


RNI No. APTEL/2004/12176

# వార్తాప్రభ

epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 216 | ది. 31-10-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# బెజవాడకు భవిష్యత్తులో వరద రాకుండా శాశ్వత పరిష్కారం

● వరదల్లో నష్టపోయిన వాహనదారుల భీమా చెల్లింపులు 15 రోజులలో పూర్తి చేయాలి ● బుడమేరు వరద నివారణ కు డీపీఆర్ సిద్ధం చేయండి ● అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం





**అమరావతి,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** బుడమేరు వరదల్లో దెబ్బతిన్న వాహనదారులకు బీమా చెల్లింపులకు సంబంధించి పెండింగులో ఉన్న దరఖాస్తులను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని బీమా సంస్థల ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదలకు సంబంధించి చేపట్టిన సహాయక చర్యలు, బాధితులకు పంపిణీ చేసిన పరిహారంపై అధికారులతో సచివాలయంలో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో కూడా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆ జిల్లాల పరిస్థితిని సమీక్షించారు. ముందుగా అధికారులు ప్రభుత్వం సహాయంపై ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం 4,21,698 మందికి రూ.625 కోట్లు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కేవలం 70 మందికి మాత్రమే ఇంకా పరిహారం అందలేదని....అది కూడా వారి బ్యాంక్ ఖాతాలు యాక్టివ్ గా లేకపోవడం వల్లనే సమస్య వచ్చిందని తెలిపారు. మరో 200 దరఖాస్తులు ఇప్పటికీ పరిశీలనలో ఉన్నాయని వాటిలో అర్హులకు ప్రభుత్వ సాయం అందిస్తామని వివరించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ మాట్లాడుతూ...చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరద బాధితులకు ప్రభుత్వం సాయం చేసిందని....గతంలో ఇంత మొత్తంలో సాయం చేసిన సందర్భం ఎన్నడూ ఎక్కడా లేదని సిఎం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించాలనే ప్రయత్నంలో తాము ఉన్నామని...చివరి బాధితుడి వరకు ప్రభుత్వ సాయం చేరుతుందని సీఎం అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో వరదలకు నష్టపోయిన వాహనదారులకు బీమా చెల్లింపు దరఖాస్తుల్లో ఇంకా 262 పెండింగులో ఉండటంపై సిఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో విశాఖపట్నంలో హుదుద్ తుపాన్ వచ్చిన సమయంలో కేవలం నెల రోజుల్లోపే బాధితులకు బీమా సొమ్మును అందించామని, ఆ తరహాలో ఇప్పుడు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. పెండింగులో ఉన్న క్లెయిమ్ దరఖాస్తులన్నీ 15 రోజుల్లో పరిష్కరించి బాధితుల ఖాతాలో బీమా సొమ్ము జమ చేయాలని బీమా సంస్థల ప్రతినిధులు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా లబ్ధిదారుల జాబితాను వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలని సూచించారు. భవిష్యత్తులో బెజవాడకు వరద ప్రమాదం లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. దీనికి సంబంధించి తక్షణం డీపీఆర్ రూపొందించాలన్నారు. కాలువ గట్లకు, కరకట్టలకు గండ్లు పండకుండా కట్టుదిట్ట చర్యలు చేపట్టడానికి, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు సంబంధించి కేంద్ర నుండి నిధులు గ్రాంటు రూపంలో వస్తాయని, ఆ నిధులను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో వరద ముంపు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆపరేషన్ బుడమేరులో భాగంగా ఆ ప్రాంత ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించి వారికి శాశ్వత పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలన్నారు. వరదల్లో దెబ్బతిన్న చిరు వ్యాపారులకు చెల్లించాల్సిన పరిహారాన్ని తక్షణం విడుదల చేయాలని ఆదేశించారు. వరదలకు ప్రజలు ఎన్ని కష్టాలు పడ్డారో స్వయంగా చూశానని....ఏ ఒక్కరికీ సాయం అందకుండా ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయ పడ్డారు.

# టీటీడి ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు

● తెలంగాణ నుంచి ఐదుగురికి స్థానం



**అమరావతి ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి నూతన ఛైర్మన్‌గా టి.వి.5 అధినేత బీఆర్ నాయుడు నియమితుల య్యారు. 24 మంది సభ్యులతో టీటీడీ పాలకమండలి ఏర్పాటు కానుంది. ఈ మేరకు టీటీడీ అధికారిక ప్రకటన విడు దల చేసింది.టీటీడీ బోర్డు సభ్యులుగా జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే), వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు ఎమ్మె ల్యే),ఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే), పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి), జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ), శ్రీసదాశివరావు నన్నపనేని, కృష్ణమూర్తి ( తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్. ఆర్.ఎన్ (కర్ణాటక), జస్టిస్ హెచ్‌ఎల్ దత్ (కర్ణాటక), శాంతారామ్, పి.రామ్మూర్తి (తమిళనాడు), జానకీ దేవి తమ్మిశెట్టి, బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలం గాణ),అనుగోలు రంగశ్రీ (తెలంగాణ), బూరగాపు ఆనందసాయి (తెలంగాణ), సుచిత్ర ఎల్ల (తెలంగాణ), నరేశ్‌కుమార్ ( కర్ణాటక), డా.అదిత్ దేశాయ్ (గుజరా త్), శ్రీసౌరబ్ హెచ్ బోరా (మహారాష్ట్ర) లు నియమితులయ్యారు.

# కష్టాలు ఎల్లకాలం ఉండవు.. భవిష్యత్తు మనదే.. : జగన్

● మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెండో రోజు పులివెందుల పర్యటన





**పులివెందల,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్... కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని పలువురు వైయస్ జగన్ దృష్టికి తీసుకొచ్చారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వైయస్ జగన్ సూచించారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి చొరవ చూపారు. వైయస్ జగన్ ప్రజాదర్బార్‌లో ఉల్లి రైతులు కలిసి తమ సమస్యను చెప్పుకున్నారు, ఎకరాకు రూ. లక్ష పెట్టుబడి పెట్టినా కనీసం రవాణా చార్జీలు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర అందుతుందా అని శ్రీ వైయస్ జగన్ వాకబు చేయగా తమకు అలాంటి మేలు ఒకటి కూడా జరగలేదని వారంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు. రైతులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైయస్ జగన్, వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

# డ్వాక్రా సంఘాలకు మరింత చేయూతనిస్తాం

● వచ్చే ఐదేళ్లల్లో పేదల ఆదాయం రెట్టింపు చేసేలా ప్రణాళికలు ● పేదరిక నిర్మూలనకు నిజమైన లబ్ధిదారుల ఎంపికకు ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ తోడ్పాటు ● జనవరి నుంచి అమరావతి రాజధాని పనులు ● రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ






విజయవాడ,**అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పేద ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు చేయాలంటే ప్రజల స్థితిగతులపై పూర్తి సమాచారం ప్రభుత్వం వద్ద ఉండాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు సాధించగలమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. మహాత్మా గాంధీ రోడ్డులోని అమరావతి కన్వెన్షన్ హాల్ లో మెప్మా స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్ పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ వర్క్ షాపుకి మంత్రి పి. నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారాయణ పాత్రికేయులతో మాట్లాడుతూ డ్వాక్రా, మెప్మా సంఘాల సభ్యులకు సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తారని... వారి ఆర్థిక పరిస్థితి బాగుంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బాగుపడుతుందని బలంగా నమ్ముతారన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు కావాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. అందుకు అనుగుణగా మెప్మాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకుని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా పేద ప్రజలకు చేరువ కావాలంటే డేటా ప్రొఫైలింగ్ ఎంతో అవసరమన్నారు. సభ్యుల డేటా ఆధారంగా ఎవరెవరికి ఎలాంటి పథకాలు, ప్రభుత్వం అందించాలనే దానిపై స్పష్టత వస్తుందన్నారు. గత ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ను నిర్లక్ష్యం చేసిందన్నారు. పేదల కోసం తలపెట్టిన టిడ్కో ఇళ్లను కూడా లబ్దిదారులకు అందించలేదన్నారు. ప్రొఫైల్ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యుల డేటా నవంబర్ కు పూర్తి అవుతుందని, డిసెంబర్ నెలాఖరు నాటికి డేటా బేస్ మొత్తం సిద్ధం అంతుందన్నారు. జనవరి నుంచి సభ్యుల డేటా ప్రకారం ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామన్నారు. అమెరికాలో అయితే పౌరులకు యూనిక్ నెంబర్ ఉంటుందని, దాని ప్రకారం వారి సమాచారం సేకరించవచ్చని, ఇండియాలో అయితే ఆధార్ నంబర్ ద్వారా సమాచారం వస్తుందన్నారు. ఏదైనా పాలసీ చేయాలన్నా, పథకాలు అందించాలన్నా ప్రభుత్వం వద్ద పౌరుల సామాజిక, ఆర్థిక స్థితి ఎలా ఉందనే సమాచారం ఉంటే ఎవరికి ఏ పథకాలు అందించాలో అనేదానిపై పూర్తి అవగాహన ఉంటుందన్నారు. మెప్మా ఏపీ లో 2 లక్షల 78 వేల 407 స్వయం సహాయక సంఘాలున్నాయని అందులో మొత్తం సభ్యులు 28 లక్షల 56 వేల 651 మంది ఉన్నారన్నారు. గత ఐదేళ్లలో స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన డేటా ప్రాసెస్ సరిగా జరగలేదన్నారు. దీనివల్ల సభ్యుల బ్యాంక్ అకౌంట్ లు, లోన్ వివరాలతోపాటు వారికి సంబంధించిన ఇతర డేటా సరిగా లేదన్నారు. అందుకే నిజమైన లబ్ధిదారులను గుర్తించి, సభ్యులకు సంబంధించిన సామాజిక, ఆర్థిక స్థితి గతులపై ఖచ్చితమైన డేటా తీసుకోవడం ద్వారా పేదరిక నిర్మూలనకు సహాయపడుతుందన్నారు. టిడ్కో ఇళ్లు నిర్మించిన చోటే వారు ఉపాధి పొందే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తే వారు పట్టణాలకు వచ్చే అవకాశం ఉండదని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఆవిధంగా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని పనులపై అశ్రద్ధ వహించిందని, అప్పట్లో ఇచ్చిన టెండర్లుకు కాలపరిమితి పూర్తి అయ్యిందని, అందుకే ఆ టెండర్లు రద్దు చేసి మరలా క్యాబినెట్ ఆమోదంతో టెండర్లు పిలుస్తామన్నారు. ఈ ప్రక్రియ అంతా నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు పూర్తి అయి, జనవరి నుంచి రాజధాని పనులు మొదలుపెడతామని మంత్రి నారాయణ తెలియజేశారు. వర్క్ షాపులో మెప్మా ఎండీ తేజ్ భరత్, అన్ని జిల్లాల పీడీ లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 45.72 మీటర్ల ఎత్తులోనే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం

● ప్రాజెక్ట్ ఎత్తు విషయంలో కూటమి ప్రభుత్వం ఏమాత్రం రాజీపడబోదు
● 150 అడుగుల మేర నీటిని నిల్వచేసి నదులను అనుసంధానం చేస్తాం
● రెండు ఫేజులు అంటూ ప్రాజెక్ట్ ఎత్తును 41.15 మీటర్లకు కుదించిన ఘనత గత ప్రభుత్వానిదే
● రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు




**అమరావతి,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో తమ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని, గతంలో తాము ప్రతిపాదించినట్లుగా 150 అడుగుల మేర నీటి నిల్వ ఉండే విధంగా 45.72 మీటర్ల ఎత్తులోనే ప్రాజెక్టును నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రెండు ఫేజులు అంటూ పోలవరం ప్రాజెక్టు ఎత్తున 41.15 మీటర్లకు కుదించిన ఘనత గత ప్రభుత్వానిదే అని ఆయన తప్పుపట్టారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును రెండు ఫేజుల్లో నిర్మిస్తామంటూ ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి పోలవరం ప్రాజెక్టు అథారిటీకి పలు మార్లు ప్రతిపాదనలు పంపిన గత ప్రభుత్వం, ఆ బురదను తమ ప్రభుత్వంపై రుద్దే విధంగా దుష్ప్రచారం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. 2022 జనవరిలో పోలవరం ప్రాజెక్టు ఫేజ్-I&II అంటూ 41.15 మీటర్ల ఎత్తున ప్రతిపాదిస్తూ అప్పటి స్పెషల్ సి.ఎస్. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సి.ఇ.ఓ.కు లేఖ వ్రాస్తూ రూ.10,911.15 కోట్ల మేర నిధులు రావాలంటూ అడగడం జరిగిందన్నారు. తదుపరి జలవనరుల శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ, సి.ఇ. తదితరులు కూడా పల మార్లు లేఖలు వ్రాయడం జరిగిందన్నారు. వాటిలో పోలవరం ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లు అంటూ ప్రత్యేకంగా మెన్షన్ చేయడం జరిగిందన్నారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ పోలవరం ప్రాజెక్టును ఫేజ్-I&II అంటూ ఎప్పుడూ విభజించలేదని, సుప్రీమ్ కోర్టు, గోదావరి ట్రిబ్యునల్ అనుమతించిన మేరకు 150 అడుగుల మేర నీటిని నిల్వ చేసే విధంగా 45.72 మీటర్ల ఎత్తున ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.55,545 కోట్లకు టెక్నికల్ ఎడ్వైజరీ కమిటీ ఆమోదాన్ని కూడా పొందడం జరిగిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో ఏమాత్రం రాజీ పడబోదని, నూటికి నూరు శాతం 45.72 మీటర్ల ఎత్తున ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అయితే గత ప్రభుత్వం ఫేజ్-I&II లో పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు ప్రతిపాదించిన విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద నిధులు విడుదల అవుతాయన్నారు. కానీ ఫేజ్-I&II లో మాత్రం 45.72 మీటర్ల మేర ప్రాజెక్టు ఎత్తుకు అనుగుణంగా రూ.30 వేల కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులు అవసరం అవుతాయని తాము ప్రతిపాదించామన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే 2020 లో వచ్చిన వరదల వల్ల డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని హైద్రాబాద్ ఐ.ఐ.టి. నిపుణుల బృందం కూడా నిర్ధారించినట్లు ఆయన తెలిపారు .2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికై రూ.11,762 కోట్లు ఖర్చు చేస్తే కేవలం రూ.6,764 కోట్లు మాత్రమే కేంద్రం నుండి రియంబర్స్మెంట్ రూపేణా వచ్చాయన్నారు. అయితే గత ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లను మాత్రమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వెచ్చించిందని, అయితే కేంద్రం నుండి రూ.8,382 కోట్లు రీఇంబర్స్మెంట్ రూపేణా నిధులు వస్తే అందులో రూ.3,385 కోట్లను గత ప్రభుత్వం డైవర్టు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఫేజ్-I ప్రతిపాదించిన విధంగా కేంద్రం నుండి రూ.12,250 కోట్ల నిధులు ఈ మధ్యనే అందాయని, అదే గత ప్రభుత్వ హయాంలో అందితే ఈ నిధులను కూడా డైవర్టు చేయడం జరిగేదని అన్నారు.

# అన్న క్యాంటీన్లు, వరద బాధితులకు విరాళాలు

**అమరావతి,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పేదల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్లకు సజ్జా రోహిత్ అనే దాత రూ. 1 కోటి విరాళం అందజేశారు. సచివాలయంలో బుధవారం ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి విరాళానికి సంబంధించి చెక్కును అందజేశారు. అలాగే కపిలేశ్వరపురం మాతృభూమి శ్రేయోసంఘం ప్రతినిధి కె. రామ్మోహనరావు కూడా అన్న క్యాంటీన్లకు రూ.5,41,116 చెక్కును అందజేశారు. ఎస్.కె. యూనివర్సిటీ సిబ్బంది తరఫున ఆచార్య జి.వెంకట నాయుడు రూ.17,34,786, కుప్పం నియోజకవర్గం నుండి సేకరించిన రూ.14,36,000 విరాళాన్ని మాజీ ఎమ్మెల్సీ గౌరివాని శ్రీనివాసులు వరదబాధితుల సహాయర్థం ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.



# నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్- 3 పరీక్షలు

● షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తెలంగాణలో గ్రూప్-3 అభ్యర్థులకు కీలక అప్‌డేట్ వచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాజాగా పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుండగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1బీ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్ -2 నిర్వహించనున్నారు. అలాగే, నవంబర్ 18న పేపర్ 3 పరీక్షను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహిస్తారు. నవంబర్ 10న హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. గ్రూప్ 3 పరీక్ష మొదటి సెషన్‌కు ఉదయం 8.30గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1.30గంటల లోపే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్‌లో 9.30గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30గంటలకు గేట్లు మూసివేస్తామని, ఆ తర్వాత ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని తేల్చి చెప్పారు. సెలక్షన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను, క్వశ్చన్‌పేపర్లు జాగ్రత్త చేసుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. డూప్లికేట్ హాల్‌టికెట్లను తర్వాత జారీ చేయబోమని స్పష్టం చేసింది. తెలంగాణలో దాదాపు 1380కి పైగా గ్రూప్-3 పోస్టులకు 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

## వార్తాప్రభ - పంచాంగం

**31-10-2024 గురువారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, శ్వేషమాసం, కృష్ణపక్షం. ఆశ్వయుజమాసం, శుక్లపక్షం

తిథి : చతుర్దశి 03:53 వరకు
నక్షత్రం : చిత్త 12:44 వరకు
వర్జ్యం : 06:43 నుండి 08:31 వరకు
దుర్ముహూర్తం : 09:53 నుండి 10.38 వరకు
రాహుకాలం : 01.26 నుండి 02:52 వరకు
మంచి సమయం : 06.43 నుండి 08.31వరకు
సూర్యోదయం : 6:01 కి
సూర్యాస్తమయం : 5:27 కి

# నారాయణ స్కూల్ లో దీపావళి సంబరాలు





**మైలవరం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక నారాయణ స్కూల్ లో దీపావళి సంబరాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో దీపాలు(ప్రమిదలు) వెలిగించారు. ఈ సంబరాలకు నారాయణ స్కూలు ఏ.జి.ఎం హరీష్ బసవరాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ రత్నకుమారి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని పిల్లలందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మనీషా, ఈ.కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, ఏవో దివ్య, డీన్. శామ్సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిడమర్రులో పేలుడు అలజడి ముగ్గురికి తీవ్ర గాయాలు



**కృత్తివెన్ను,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా మారుమూల ప్రాంతంలో బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం ప్రజల్లో కలవరం సృష్టించింది. కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామంలో బాణాసంచా తయారు చేస్తున్న ఇంటిలో భారీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. వీరిలో ఒకరు మైనరు బాలుడు. అతడి కళ్లకు మంటలు అంటుకున్నాయి. ప్రస్తుతం మచిలీపట్నం ఆసుపత్రిలో ఈ మైనరు చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వీరిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకరు చనిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. నిడమర్రులోని ఓ ఇంట్లో బాణసంచా బాంబులు తయారు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే మరో ట్విస్ట్ తెరమీదకు వచ్చింది. పేలింది బాణాసంచా సామాగ్రి కాదని, స్థానికంగా పందులను వేటాడేందుకు నాటు బాంబులను తయారు చేస్తుంటారని, ఈ రోజు మూడు నాటు బాంబులను రెడీ చేసి పందుల కోసం వెళు తుండగా ఓ బాంబు చేజారి పేలిందని కథనం తెరమీదకు వచ్చింది. ఇంతకీ ఈ పేలుడు ఘటనకు దీపావళి బాంబులా? పందుల వేట బాంబులా? ఇదీ పోలీసులను ఉక్కిరిబిక్కిరి చేసే ప్రశ్న. ఇక బందరులోనూ పెట్రోలు బంకులకు సమీపంలో బాణసంచా స్టాల్స్ కు అనుమతి ఇచ్చారని, ఇక్కడ తగు జాగ్రత్త అవసరమని జనం వేడుకొంటున్నారు.

# ఉచిత గ్యాస్ కొందరికే?!

**● కడపజిల్లాలో 5,86,352 మంది అర్హులుగా ఉన్నట్లు తెలుస్తోంది ● 29 నుంచి బుకింగ్ సదుపాయం ● మూడు నెలల కో సిలిండర్**



దీపావళి పర్వదినం సందర్భంగా అమల్లోకి రానున్న ఉచిత గ్యాస్ కొందరికేనని తెలుస్తోంది. రాష్ట్రప్రభుత్వం జిల్లాలోని తెల్లకార్డు దారులు అందరికీ ఉచిత గ్యాస్ పథకం వర్తిస్తుందని చెబుతోంది. కానీ లోగుట్టుమ గమనిస్తే ఆధార్ నెంబర్ పరిశీలన మెలిక పెట్టింది. ఆధార్ డేటా ఆధారంగా వార్షిక ఆదాయాన్ని పరిశీలించిన అనంతరం పలువురి కి కోత విధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. అందుకే ఆధార్‌కార్డు పరిశీలనను నిబంధనల్లో చేర్చినట్లు తెలుస్తోంది. జిల్లాలో 5,86,352 మంది తెల్లకార్డుదారులు ఉన్నారు. వీరిలో 3.69 లక్షల మంది దీపం కనెక్షన్‌దారులు ఉన్నారు. తెల్లరేషన్‌కార్డు దారులందరూ ఉచిత గ్యాస్ సదుపాయానికి అర్హులని రాష్ట్రప్రభుత్వం చెబుతోంది. వాస్తవానికి ఆధార్‌కార్డు పరిశీలన చేసిన అనంతరం వార్షిక ఆదాయాలను పరిశీలించనుంది. అనంతరం ఉచిత గ్యాస్ లబ్ధిదారులను గుర్తించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. క్రిమీలేయర్ తరహా నిబంధనలను అమలు చేసి లబ్ధిదా రుల సంఖ్యను గణనీయంగా తగ్గించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆదాయానికి లింకు..** జిల్లాలో కడప, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ పట్టణాలు ఉన్నాయి. వీటి పరిధి లోని నివసించే వారికి నెలకు రూ.12 వేలు, రూరల్‌లో రూ.10 వే లు ఆదాయం కలిగిన లబ్ధిదారులు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకా ని కి అర్హులుగా నిర్ధయించింది. ఈలెక్కన జిల్లాలో 5,86, 252 లక్షల మంది అర్హులవుతారా, దీపం పథకం లబ్ధిదారుల్లెన 3.86 లక్షల మందికి పరిమితం చేస్తుందా, లేక ఎంత మంది ఉచిత గ్యాస్ పథకా నికి అర్హులవుతారో వేచి చూడాల్సి ఉంది. ఉచితంగా గ్యాస్ సిలిండర్‌ను సర ఫరా చేసిన 24 గంటల నుంచి 48 గంటలలోపు గ్యాస్ నగదును ఖాతాల్లో జమ చేయనుంది. అక్టోబర్ 31 నుంచి మార్చి నెలాఖరు లోపు మొదటి సిలిండర్, ఏప్రిల్ ఒకటి నుంచి జూన్ నెలాఖరు నాటకి మూడవ సిలిండర్, జులై నుంచి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మూడవ సిలిండర్‌ను సరఫరా చేసే అవకాశాలాను పరిశీలిస్తోంది.

-సి.రాజారెడ్డి,సీనియర్ పాత్రికేయులు, కడప

# రవీంద్ర భారతిలో ఘనంగా దీపావళి సంబరాలు..






**కాకినాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాయకపురం రవీంద్రభారతి పాఠశాలలో దీపావళి 'సంబరాలు ఘనంగా నిర్వహించారు. భారతీయ పండుగలలో ఆనంద ఉత్సాహాలతో జరుపుకునే పండుగే దివ్య విపుల దీపావళి. దీపావళి ఎందుకు జరుపుకుంటారో దాని యొక్క విశిష్టత గురించి చెప్పి ప్రజలు ఆనందంతో దీపావళి పండుగ జరుపుకుంటారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.అరుణకుమార్ అన్నారు. లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చికటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయనికి ప్రతికగా దీపావళి పండుగగా జరుపు కుంటారని, దీప మాలికల శోభతో వెలుగొందే గృహ ప్రాంగణాల దీపముల వరుస దీపావళి అని ఎజిఎం బి. వెంకట లింగేశ్వరరావు అన్నారు. ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే అబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు,పిండి వంటలు, ఘుమఘుమలు, బాణాసంచా ఈ దివ్య దీపావళి సోయగాలని ఈ పండుగను ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున జరుపుకుంటారని శ్రీఉత్తమ చంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిన్నారుల వస్త్రాలంకరణ, వేషధారణలు, రంగు రంగుల రంగవల్లికలు, దీపకాంతులు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

# పట్టభద్రులు మీ ఓట్లు నమోదు చేసుకోండి..

**● ఇంటింటి ప్రచారం చేసిన టిడిపి నేత గోపు సత్యనారాయణ**



**మచిలీపట్నం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మండల పరిధి కానూరు గ్రామ పంచాయితీ లో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ కానూరు గ్రామపంచాయితీలో ఉన్న 50 మంది పట్టభద్రుల యొక్క వారి ఇంటికి వెళ్లి పట్టభద్రుల ఓటుని నమోదు బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 జూన్ నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై వారందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవడానికి అర్హులు అని తెలియచేసారు, ఓటు నమోదు ప్రక్రియ నవంబర్ 6 వ తారీకు కొనసాగుతుందని చెప్పారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. పాత ఓటర్ల జాబితా రద్దు అవుతుంది. ఎప్పటికప్పుడు కొత్త జాబితాతోనే ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# జిల్లాలో సామాజిక భవనాలకు కు పది కోట్లు విడుదల చేసిన ఎంపీ వల్లభనేని

**● పెడన నియోజకవర్గానికి 50 లక్షలు**



**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** సామాజిక భవనాల నిర్మాణం కోసం జిల్లాలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకోసం బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి రూ.10.10 కోట్లు విడుదల చేశారు. బందరు పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు నియోజకవర్గాలలో 19 భవనాల నిర్మాణాల నిమిత్తం ఈ నిధులను విడుదల చేశారు. పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామానికి 50 లక్షలు బందరు నియోజకవర్గ ఎన్ గొల్ల పాలెంకి 60 లక్షలు 50వ డివిజన్ కు 50 లక్షలు భోగిరెడ్డిపల్లికి 50 లక్షలు నాగాయలంకకు కోటి శ్రీకాకుళం 50 లక్షలు నారాయణరావు నగర్ 50 లక్షలు గుడివాడ మున్సిపాలిటీకి 50 లక్షలు గుడ్లవల్లేరు మండలంవడ్లమన్నాడుకు 50 లక్షలు లక్ష్మీపురం కు 50లక్షలు పామర్రు నియోజకవర్గంలో పెద్దముత్తేవి కి కోటిన్నర కాజ 50 లక్షలు ఉంద్రపూడి 50 లక్షలు ఎలమర్రు 35లక్షలు గురువింద పల్లి 30 లక్షలు పెనమలూరు నియోజకవర్గం వేల్పూరు 50 లక్షలు కాటూరు 50 లక్షలు గన్నవరం నియోజకవర్గం బొమ్ములూరు 25 లక్షలు కొత్తగూడెం 40 లక్షలు పురుషోత్తం పట్నం 20 లక్షలు మంజూరు అయ్యాయి.

# రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గా అనిల్ చంద్ర పునేట



**అమరావతి,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, పూర్వపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేట నియమితులైయ్యారు. పునేట నియామక ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జారీ చేశారు. రెండేళ్ల పాటు ఆయన రాష్ట్ర విజిలెన్స్ కమీషనర్ గా రెండేళ్లపాటు విధులు నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా ఆయన 2019లో పదవీ విరమణ చేశారు. ఆ తరువాత ఉత్తరాఖండ్ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ గా మూడేళ్లపాటు విధులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ శాఖలో సిసియల్ఎ కమిషనర్ గా పనిచేసిన కాలంలో పలు సంస్కరణ చేపట్టి కేంద్ర ప్రభుత్వం నుండి అనేక జాతీయ స్థాయి అవార్డులను అందుకున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ గా పనిచేసిన సమయం లోను అనిల్ చంద్ర పునేట ఈ రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలు పొందారు. పునేట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ కమిషనర్ గా నియమితులు కావడం పై పలువురు సీనియర్ ఐఎఎస్ అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. రెండు మూడు రోజుల్లో అనిల్ చంద్ర పునేట పదవి బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

# ధన్వంతరి అనుగ్రహం ప్రజలందరికీ ఉండాలి - డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** ధన్వంతరీ దేవుని అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఆనందంగా కొనసాగాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ప్రార్థించారు. కొంగోడు గాయత్రీ పీఠంలో కేఎస్ బాబు ఆధ్వర్యంలో ధన్వంతరి వ్రత వేడుకలు జరిగినవి డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు,డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అలయన్స్ క్లబ్ గొల్లపాలెం అధ్యక్షులు పుష్ప లత పరిసర ప్రాంత వైద్యులు ఈధన్వంతరి వ్రతాన్ని ఆచరించారు పురోహితులు మాట్లాడుతూ ఆరోగ్యానికి అధిపతి దేవుడు అయినటువంటి ధన్వంతరి దేవుని వ్రతం ఆచరించడం చాలా శ్రేష్ఠమని సర్వేజనా సుఖినోభవంతు అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఈవ్రతం దీపావళికి ముందు వచ్చే ప్రయోదశినాడు ఆచరించడం ఉత్తమం అని తెలిపారు. కార్యక్రమంలో సూరిబాబు శ్రీను సుధాకర్ శ్రీను జెవివి. ప్రసాద్,ఆచారి చిక్కాల, నాగేశ్వర,పరిసర ప్రాంత ప్రజలు ఈ వ్రతాన్ని ఆచరించారు. అన్నప్రసాద వితరణ అనంతరం భక్తులకు సత్యనారాయణ బాబు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# డిఆర్వోగా వెంకట్రావు బాధ్యతలు స్వీకరణ..



**కాకినాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** జిల్లా రెవిన్యూ అధికారిగా(డిఆర్వో) జె. వెంకట్రావు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు ఎన్నికల సమయంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం సాధారణ బదిలీల్లో భాగంగా ఆయనను జిఎడి కి రిపోర్ట్ చేయాలని సూచించిన ప్రభుత్వం కాకినాడ జిల్లా డిఆర్వో గా బదిలీ చేసింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జేసీ, ఆదేశాలు, సూచనలు మేరకు బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు. పలువురు అధికారులు వెంకట్రావుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, జేసీ రాహుల్ మీనా లను మర్యాదపూర్వకంగా కలిశారు.

# కార్తీక మాస మహోత్సవాలకు హాజరుకానున్న ఎమ్మెల్యే కొలికిపూడి

**● ఆలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్ధన రావు**



**విస్సన్నపేట,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో జరగనున్న కార్తీక మాస ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలకు తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు హాజరుకానున్నారని ఆలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్ధన రావు తెలియజేశారు. స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక శుద్ధ పాడ్యమి శనివారం నుండి మార్గశిర శుద్ధ పాడ్యమి డిసెంబర్ రెండవ తేదీ సోమవారం వరకు కార్తీక మాస విశేష పూజా కార్యక్రమాలు వేద పండితుల నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీ లలితా సహస్రనామార్చన ,మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ,శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతములు, ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, కుంకుమార్చన , మహా హారతి, మహా మంత్రపుష్పం తదితరాలు దాతల సహాయ సహకారాలతో నిర్వహించనున్నామని ఆయన చెప్పారు. గోత్రనామములు శ్రీ చంద్రశేఖర్ స్వామి వారి సన్నిధిలో చదువుటకు రసీదు రాయించు కొనువారు అర్చక స్వామి పావులూరి వెంకటేశ్వరరావు అలియాస్ ఏడుకొండలు 949257 1579 నెంబరుకు సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# స్వామి దయానంద సరస్వతి వర్ధంతి నివాళులు



**కృత్తివెన్ను,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** ఆర్య సమాజ్ స్థాపకుడు సంఘసంస్కర్త స్వామి దయానంద సరస్వతి వం-ర్థంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కొప్పినీడి మాట్లాడుతూ దయానంద సరస్వతి ఒక హిందూ తత్వవేత్త సామాజిక నాయకుడు మరియు ఆర్య సమాజ్ స్థాపకుడు అని స్వరాజ్యం కోసం భారతీయుల కోసం భారత దేశం అని పిలుపు నిచ్చిన మొదటి వ్యక్తి అని అన్నారు. అజ్ఞాన అంధకారం దారిద్ర్యం అన్యాయాన్ని ఎదిరించి పోరాడిన యోధుడు అని అన్నారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్ యేసు బాబు జె రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎవరు ప్రతిపక్షమో ఎవరు అధికారపక్షమో అర్థం కాని కౌన్సిల్

**● కర్ర విరగకుండా పాము చావకుండా సమాధానాలు చెప్పిన కమిషనర్ గోపాలరావు**




**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెడన పురపాలక సంఘంలో ఎవరు అధికారపక్షమో ఎవరు ప్రతిపక్షమో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. చైర్ పర్సన్ కటకం నాగ కుమారి అధ్యక్షతన బుధవారం నాడు కౌన్సిల్ సమావేశం జరిగింది. స్వపక్షంలో( వైసీపీ )విపక్షం పలు అంశాలపై ఒకవైపు ప్రశ్నలు సంధిస్తుండగా సహజంగానే విపక్షం(జనసేన ) నుంచికూడా అనేక ప్రశ్నలు వచ్చాయి. కమిషనర్ మన్నెం గోపాలరావు అందరి ప్రశ్నలకు కర్ర విరగకుండా పాము చావకుండా సమాధానాలు ఇస్తూ అదేదో సామెత చెప్పినట్టుగా తప్పించుకుని తిరుగు వాడు ధన్యుడు సుమతి అన్నట్లుగా వ్యవహరించారు. గోపాలరావు గతంలో కూడా ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉంది. ఇక్కడి ప్రజాప్రతినిధుల సత్తా ఆయనకు బాగా తెలుసు. ఏ ప్రశ్నకి ఎలాంటి సమాధానం చెప్పాలో ఆయనకు తెలిసినంతగా మరి ఎవరికి తెలియదు. (ఆయనకు కొంచెం లౌక్యం ఎక్కువలే ) అయినా ఏ విషయమైనా సరే నేరుగా సమాధానం చెబితే వాళ్లు అధికారులు ఎందుకు అవుతారు. మోకాలుకి బోడి గుండుకి ముడిపెట్టే ప్రశ్నలు అడిగే ప్రజా ప్రతినిధులు ఉన్నంతకాలం వారికి ఎలా సమాధానం చెప్పాలో అధికారులకు తెలియదా? అదన్నమాట సంగతి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలులో ఏసీ మిషన్ ఇటీవల మిస్సయింది. ఆ విషయం జనసేన సభ్యురాలు మట్టా నాగ పావని సమాచార హక్కు చట్టం ద్వారా బయటకు లాగింది. ఈ విషయం మీద కొన్ని రోజులుగా చర్చ నడుస్తుంది. ఆ ఏసి మిషన్ ఎక్కడికి వెళ్లిందో ఏమైందో ఎవరు పట్టుకెళ్లారో అందరికీ తెలుసు. అయినా చర్చ కోసం చర్చ నడిచింది. పోయిన ఏసీ మిషన్ ఏమైందో తెలియదు గానీ ఉన్నట్టుండి కొత్త మిషన్ మాత్రం బుధవారం నాడు కౌన్సిల్ హాలు ముందు ప్రత్యక్షమైంది. అది ఎక్కడ నుంచి వచ్చిందో? ఎవరు తెచ్చారో? ఎవరు పంపారో ? అన్ని బేతాళ మాంత్రికుడి ప్రశ్నలే. ఈ విషయాన్ని ఇంటర్ పోల్ అధికారులు కనుక్కోవడం కూడా కష్టంలా ఉంది. కౌన్సిల్ సమావేశం పూర్తయ్యే వరకు కూడా ఆ ఏసీ మిషన్ ఆటోలో కొంతసేపు ఉండి ఆ తర్వాత కింద కూర్చుంది. కౌన్సిల్ సభ్యులు ఆయాసపడి అనేక ప్రశ్నలు అడిగినప్పటికీ కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఏసీ మిషన్ వ్యవహారం మిస్టరీ గాని మిగిలిపోయింది. ఇక అజెండాలోని మిగిలిన అంశాల మీద చర్చ చౌ.. చౌ గానే సాగింది. ఎప్పటి మాదిరిగానే స్వీట్ హాట్ తిని టీ తాగి సభ్యులు బయటికి వెళ్లిపోయారు. పోకిరి సినిమాలో అన్నట్లు వచ్చామా.. తిన్నామా.. తాగామా.. వెళ్ళామా అన్నట్లుగానే ఉంది కౌన్సిల్ మీటింగ్. వైస్ చైర్మన్ కాజా ఫ్లోర్ లీడర్ బళ్ల గంగయ్య సభ్యులు కటకం ప్రసాద్ మెట్ల గోపి ప్రసాద్ పిచిక సతీష్ జయేష్ బాబులాల్ పలువురు మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రతిభకు గుర్తింపు అంటే నిత్య వెలుగుల దీపావళి



**విస్సన్నపేట,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పేదలందరికీ అందుబాటులో ఉన్నత విద్యను అందించే లక్ష్యంగా 62 సంవత్సరాల క్రితం గుంటూరులో ఏర్పాటుచేసిన శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ యాజమాన్యం పలు రంగాలలో ప్రతిభ పాటవాలను గుర్తిస్తూ చేసే సత్కారాలు సర్వత్రా గుర్తింపు నిస్తున్నాయి. హై స్కూల్ వ్యవస్థాపకులు పాటిబండ్ల సీతారామయ్య 142వ జయంతి ఉత్సవ మహోత్సవ కార్యక్రమాల లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో ప్రతిభావంతులను గుర్తిస్తూ వారిని ఆహ్వానించి సన్మానాలు చేయటం వస్తున్న ఆనవాయితీ పరంపరగా గురువారం చేయు సన్మానాలలో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య )కు ఆహ్వానం రావడం పరిసర ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత మాజీ డిజిపి ఏ బి వెంకటేశ్వరరావు, ఆత్మీయ అతిథి యలమంచిలి శివాజీ, పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ కమిటీ అధ్యక్షులు దేవినేని మల్లికార్జున రావు, జాయింట్ సెక్రెటరీ వసంత వీర రాఘవయ్య, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొననున్న ఈ కార్యక్రమంలో సన్మాన ఆహ్వానం నకు గుర్తింపునిస్తూ ఆహ్వానం రావడం పట్ల బుడ్డయ్య కీర్తి దశదిశలా వ్యాపించిందని మేధావి వర్గం అంటుంది. మూడు కోట్ల రూపాయలతో దేశంలోనే మూడవ శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయం నిర్మాణం చేయటం సకల దేవతలను ప్రతిష్ఠించడం ఒకటైతే విద్య వైద్య రంగాలలో అభివృద్ధి కొరకు స్థల మరియు ధన రూపంలో కోట్లాది రూపాయలు విరాళాలు ఇవ్వటం తిరువూరు శాసనసభ్యులు శ్రీనివాసరావు కొలికపూడి అన్నట్లు ఊరి మీద పడి తినే వాళ్లు ఉన్న ఈ రోజులలో ఊరికి మేలు చేయడానికి ఉన్న బుడ్డయ్య మహా దొడ్డయ్య అని కొసమెరుపుగా చెప్పుకోవచ్చని పలుచోట్ల వినిపిస్తుంది.

# శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి సీనియర్ నాయకుడు



**విస్సన్నపేట,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావుకు కొర్లమండ టిడిపి నాయకులు శ్రీనివాసరావు నెక్కలపు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గ చరిత్రలో రాబోయే కాలంలో కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే కాకముందు ఎమ్మెల్యే అయిన తర్వాత జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుకుంటారని ఆయన చెప్పారు. శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ చైర్మన్ గా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వెంపటి శ్రీకృష్ణ జనార్ధన రావు కు సిఫారసు చేయటం పట్ల ఎమ్మెల్యే తన బ్రాండ్ ను చూపారన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి - శాసనసభ్యులు అరీక పూడి గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ కి చెందిన పోచమ్మ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి) ద్వారా మంజూరైన 3,00,000 /- మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియ చేసారు.అదే విధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు, అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,కాశినాథ్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**-జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి వినతి**



**-శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని పెండింగ్ పనులను పూర్తి చేయాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కోరారు..డివిజన్ పరిధిలోని సత్య ఎన్ క్లేవ్,కెఎస్ఆర్,ఎన్ క్లేవ్,శివాజి నగర్ కాలనిలలో వరద నీరు చేరుతుందని దాని వలన కాలని వాసులు వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని కాలనిలలో వరద నిరు నిలవకుండా ప్రత్యేక వరద నిటి కాలువలను ఏర్పాటు చేయాలన్నారు.చందానగర్ శ్రీదేవి థియేటర్ అమిన్ పుర్ రోడ్డు పనులను వేంటనే చేపట్టాలన్నారు.

### ఈటెల రాజేందర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ):**దీపావళి పండుగ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని వారి కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆ లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని హిందూ బంధువులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్,రఘు,కూకట్ పల్లి నాయకులు దుర్గాప్రసాదరావు, ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు ధాన్యం కు బ్యాంక్ పూచికతు ఇవ్వాలి

**కామారెడ్డి, అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధ వారం ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరం వరి ధాన్యాన్ని తీసుకునే ప్రతి మిల్లర్ వ్యక్తిగత బ్యాంక్ పూచీకతు తప్పనిసరిగా సమర్పించవలసిందిగా కోరారు. అలాగే మిల్లర్లు ధాన్యాన్ని తొందరగా మిల్లులో దించుకోవాలని ఆయన సూచించారు. అలాగే మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా మేనేజర్ రాజేందర్, డి.సి.ఎస్.ఓ.నరసింహారావు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తా -శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం,గోపనపల్లి తండాకు చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు.దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,త్వరలోనే డివిజన్ లో పర్యటిస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు నరేందర్ ముదిరాజ్,గచ్చిబౌలి డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంజీవ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు దయాకర్, గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు,సీనియర్ నాయకులు నరేందర్ యాదవ్,శ్యామ్ యాదవ్, యాదయ్య ,ఆంజనేయులు,శ్రీశైలం,ప్రకాశ్ నాయక్,వేణు ప్రవీణ్ గౌడ్,దుర్గ రామ్,ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఆస్తుల "రక్షణ నిఘా నేత్రం" ఆర్.పి.ఎఫ్.!!

- ప్రయాణికుల భద్రత ప్రధాన కర్తవ్యం
- సీసీ టీవీ నిఘాతో టాప్ ఎండ్ భద్రత
- హిజ్రాలు ప్రయాణికులను బెదిరిస్తే కఠిన చర్యలు
- సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్.పి.ఎఫ్. డిఐజి ఎండి.షాదన్ జబ్ ఖాన్






**పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** రైల్వే ఆస్తుల "రక్షణ నిఘా నేత్రం" ఆర్.పి.ఎఫ్. అని తెలిపారు సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్.పి.ఎఫ్. డిఐజి ఎండి.షాధాన్ జెబ్ ఖాన్. ఈ మేరకు బుధవారం రామగుండం రైల్వే పోలీస్ స్టేషన్ తనిఖీ చేపట్టారు డిఐజి. ఈ సందర్భంగా రామగుండం ఆర్పిఎఫ్ ఇన్ స్పెక్టర్ సురేష్ గౌడ్ డీఐజీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. స్టేషన్, సిబ్బంది పని తీరును ఆయన సమీక్షించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఐజీ మాట్లాడుతూ.....ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, గంజాయి, ప్రభుత్వ రేషన్ బియ్యం, నిషేధిత గుట్కా పొగాకు ఉత్పత్తులు రవాణాకు సంబంధించిన ఏదైనా ప్రయత్నాన్ని తనిఖీ చేసి కఠిన శిక్షలు అమలు చేస్తుంది ఆర్పిఎఫ్ అని అన్నారు. ప్రయాణికుల, రైల్వే ఆస్తుల భద్రత కోసం రైల్వే స్టేషన్ లోపల, బయట సీసీ టీవీల నిఘా భద్రత పెంచాలని తెలిపారు. హిజ్రాలు ప్రయాణికులను బెదిరించిన, ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో రిజర్వేషన్ కోచ్ లలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రైల్వే గార్డ్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్యాసింజర్ ఇచ్చే ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా తగు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు డిఐజి ఖాన్.

## 18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ఆపిన గులాబీ యంగ్ ఫైటర్!!

- ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుక వినిపించిన బాస్ కేటీఆర్
- ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ తిరస్కరణ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు
- ప్రజా సమస్యలపై ఇక కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధమే
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ఆపిన గులాబీ యంగ్ ఫైటర్ ప్రజా నాయకుడు అని మరోసారి రుజువైందని హర్షం వ్యక్తం చేశారు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్. ఆ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ కార్యాలయంలో ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ సంబరాలు నిర్వహించామని అన్నారు చందర్. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుక వినిపించిన బాస్ కేటీఆర్ పోరాట పటిమతో రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా అడ్డుకున్నామని తెలిపారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈ.ఆర్.సి.) తిరస్కరణ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఇక కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్షయుద్ధమే అని హెచ్చరించారు. విజయానికి ప్రతీకగా బాణసంచా కాల్చి, డీజే పాటలకు పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే స్టెప్పులు వేశారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## మిస్సింగ్ కేసుల చేధనలో ఫాస్ట్ నెస్ ఇంపార్టెంట్!!

- ఇన్వెస్టిగేషన్ ప్రక్రియలో అలసత్వం సహించం
- పూర్తి ఆధారాలతో నేరస్తులకు శిక్ష పడేలా చేయాలి
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్





**పెద్దపల్లి/ రామగుండం పోలీస్ కమిషనరేట్: అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**పోలీసు వ్యవస్థకు సవాలుగా మారిన మిస్సింగ్ కేసులను త్వరతగతిన ఛేదించాలని, చాలెంజ్ గా తీసుకుని డిటెక్ట్ చేయాలని రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్ అన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి ఆన్ లైన్ ద్వారా పెద్దపల్లి జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీలు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, గ్రేవ్ యూఐ లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారం, ఉమెన్ మహిళా వ్యతి రేక కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, గంజాయి, డ్రగ్స్, మానవహక్కులకు సంబంధించి, మహిళా కమిషన్కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్లపై సమీక్ష జరిపారు. ఇన్వెస్టిగేషన్ ప్రక్రియలో అలసత్వం వహించవద్దని సూచించారు. పూర్తి ఆధారాలతో నేరస్తులకు శిక్ష పడేలా చేయాలి అని తెలిపారు. సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పలువురు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## సిపిఎం మండల కార్యదర్శిగా రెండవసారి ఎన్నికైన సిర్పంగి స్వామి



**వలిగొండ: అక్టోబర్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కేంద్రంలోని 21 మందితో సిపిఎం మండల కమిటీ ఎన్నిక మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య నిర్వహించారు.నూతన మండల కార్యదర్శిగా రెండవసారి గా సిర్పంగి స్వామిని నియమించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా 37 గ్రామపంచాయతీల్లో సిపిఎం పార్టీని విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తానని మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం చెర్క జగన్నాథం,వేముల మహేందర్ లతో పాటు మండల వ్యాప్తంగా పార్టీలో పనిచేసి అమరులైన అనేకమంది అమర వీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతనని తెలిపారు.2004 విద్యార్థి ఉద్యమం నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నానని భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలతో నిరంతరం ప్రజల్లో ఉంటామని ఏకగ్రీవంగా మండల కార్యదర్శిగా ఎన్నిక చేసిన పార్టీ మండల కమిటీకి జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.బునాది గాని కాలువను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి బసాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలని మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ట్రిబుల్ ఆర్ గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు ప్రభుత్వం బహిరంగ మార్కెట్ ధర ప్రకారం ముదురెట్ల పరిహారాన్ని చెల్లించాలని వలిగొండ,వేములకొండ, వేలువర్తి, వర్కట్పల్లి,గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రెడ్ల రేపాక పులిగిల్ల ఆరూరు గ్రామాల్లో పల్లె దావఖానాలకు నూతన భవనాలను నిర్మించాలని, వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గేజిట్ హోదా కల్పించాలని వలిగొండ పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలను వెంటనే వలిగొండ మార్చాలని పలు తీర్మానాలను మహాసభలో ప్రకటించారు.

## రోడ్లు వేయండి .. గుంతల మయంగా ఉన్నాయి



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**గుంతల మయంగా ఉన్నాయి రోడ్లు వేయండి అంటూ స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసుజాతనగర్ మండల కేద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ముస్తఫా నగర్ బాలాజీ నగర్ వెంచర్ పక్కనుండి వెళ్ళే దారి గుంటలు మాయంగా ఉండి నిత్యం వందల సంఖ్యలో వెళ్ళే వాహన దారులు పాద చారులు అనేక ఇబ్బందులు ఎదురుకొంటురని అన్నారు వెంటనే అధికారులు స్పందించి రోడ్డు వేయాలనికోరారు ఈ కార్యక్రమంలో ఎండి, యాకుబ్ పాషా ఎస్.కె బాజీ బాబా మొహమ్మద్ రఫీ సన్నాయి ఖాసీం ఖలీల్ పాషా (మదీనా బోలె కిషోర్ స్థానిక మహిళలు

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఐ జుబేదా బేగం




**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ స్థానిక పోలీస్ స్టేసన్ ఎస్, ఐ, జుబేదా బేగం మండల ప్రజలకు ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ప్రజలు టపాసులు తక్కువ కాల్చి కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యంగా ఉండాలని అన్నారుమండలంలో స్కామార్లు బారిన పడకుండా తగు జాగ్రతలు పాటించాలని సూచించారు అమాయకులు నేరగాళ్ల ఉచ్చులో పడకుండా స్పందించే ముందు సమాచారాని దృవీకరించుకొని సరిచూసుకోవాలి అన్నారు అలాగే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం నగదు లావాదేవీల ను బ్యాంకులద్వార నిర్ధారణ చేసుకొని అణుమానస్పద పోన్ కాల్సు నంబర్ల పై పోలీస్ ఆదికారులకు తెలపాలని అదిక రాబడి పథకాలు పట్ల జాగ్రత లు పాటిస్తూ కె వై సి ని అప్డేట్ చేయాలని వ్యకిగత బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని వాట్సప్ ద్వారా మీకు ఎలియని వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అని మాట్లాడితే వాడు సైబర్ నెరగాడే కంగారు పడకండి తెలియని వెబ్సైట్ లో డబ్బులు పెడుతున్నారని ప్రజలు అలాంటి వాటి జోలికి పోయి మోసపోవద్దని తెలిపారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**జూబ్లీహిల్స్ అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ . సి ఎన్.రెడ్డి అన్నారు. బుధవారం రహమత్ నగర్ డివిజన్ ఆరోగ్య నగర్ కి చెందిన ముదావత్ ఝూంప్ల కి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ 2.10 లక్షలు సిఎన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# ఎడిటోరియల్

## పక్కా ప్రిపరేషన్ తో షర్మిల.. ఆన్ ప్లాన్డ్ గా జగన్ టీం

యుద్ధానికి సిద్ధమన్నట్లుగా ఒకరు.. ఎలాంటి ముందస్తు వ్యూహం లేకుండా.. అప్పటికప్పుడు ఎదురయ్యే పరిణామాలకు తగినట్లు స్పందిస్తూ.. మీదకు వచ్చే అస్త్రానికి బదులైన అస్త్రాన్ని సంధించటం తప్పించి మరే మార్గం లేదన్నట్లుగా మరొకరు ఉన్నారా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఇదంతా వైఎస్ కుటుంబంలో నెలకొన్న ఆస్తుల పంచాయితీ నేపథ్యంలో ఆవిష్కృతమైన దృశ్యంగా చెప్పాలి. తనకు ఇవ్వాల్సిన ఆస్తుల విషయంలో షర్మిల పక్కాగా ఉండటమే కాదు.. ప్లానింగ్ విషయంలోనూ ఫుల్ గా ప్రిపేర్ అయినట్లుగా ఆమె తీరు కనిపిస్తోంది.ఒకటి తర్వాత ఒకటి చొప్పున తన అమ్ములపొదిలోని అస్త్రాల్ని తీస్తున్న షర్మిల తాకిడికి జగన్ తట్టుకోలేని పరిస్థితి. కుటుంబంలో కలహాలన్న విషయాన్ని ప్రత్యర్థి మీడియాలో ప్రముఖంగా వచ్చిన తర్వాత నుంచి ఒకటి తర్వాత మరొకటి అన్నట్లుగా పరిణామాలు చోటు చేసుకోవటం చూస్తున్నదే. అయితే.. ఈ వ్యవహారంలో జగన్ తొందరపడ్డారా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. షర్మిల వద్ద ఉన్న విజయమ్మ అస్త్రం ముందు వైవీ సుబ్బారెడ్డి.. విజయసాయి రెడ్డి లాంటి అస్త్రాలు ఎన్ని ఉన్నా పెద్దగా ఉపయోగం లేని పరిస్థితి.ఆస్తుల విషయంలో తల్లి విజయమ్మ.. చెల్లి షర్మిల మీద జగన్ చేస్తున్న న్యాయపోరాటానికి సంబంధించిన వివరాలు ఎప్పుడైతే ప్రత్యర్థి పార్టీ ద్వారా బయటకు వచ్చాయో.. ఈ ఇష్యూ మీద జగన్ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. కానీ.. అదేమీ పట్టించుకోనట్లుగా ఉందన్న మాట వినిపిస్తోంది. ఎప్పటికప్పుడు తన వాదనతో షర్మిల అస్త్రాలకు కౌంటర్లు ఇచ్చారే తప్పించి.. ఆమె వ్యూహం ఏమిటన్న దానిపై కాస్తంత ఆలోచించిన తర్వాత అస్త్ర ప్రయోగం చేసి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జగన్ వ్యూహాత్మాక వైఫల్యంగా తాజా ఎపిసోడ్ ను అభివర్ణిస్తున్నారు.ఎవరెన్ని చెప్పినా ఆస్తి విషయంలో టెక్నికల్ అంశాలు కాదు.. ఎమోషనల్ అంశాలే వర్కువుట్ అవుతాయన్న లాజిక్ ను జగన్ అండ్ కో ఎందుకు మిస్ అయ్యారన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. తాజాగా తెర మీదకు తల్లి విజయమ్మ సంచలన లేఖతోరావటం.. ఆస్తుల విషయంలో క్లారిటీ ఇవ్వటమే కాదు.. వైఎస్ రాజశేఖర్రెడ్డి బతికుండగా పంచలేదని.. మనమడు.. మనవరాళ్లకూ సమానంగా పంచాలనేదే ఆయన ఆదేశమని.. షర్మిలకు ఇచ్చిన రూ.200 కోట్లు డివిడెండ్లేనని.. ఒక బిడ్డకు మరో బిడ్డ అన్యాయం చేస్తున్నందునే వాస్తవాలు మాట్లాడుతున్నానని.. సుబ్బారెడ్డి.. విజయసాయిరెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆమెకుండ బద్ధలు కొట్టేశారు.విజయమ్మ నుంచి వచ్చే కౌంటర్లకు జగన్ తో సహా ఎవరు మాత్రం తిరిగి బదులు ఇవ్వగలరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వ్యూహాత్మక మౌనం మినహా మరో మార్గం లేదు. ఇదే తీరు.. షర్మిల వ్యవహారం బయటకు వచ్చినప్పుడే పాటించి ఉంటే ఎలా ఉండేదన్నది ప్రశ్న. ఎవరో ఏదో ముద్ర వేస్తున్నారని.. బురద జల్లుతున్నారని తొందరపాటుతో ముందుకు వెళ్లటంతోనూ సమస్యే అన్న విషయం షర్మిల ఎపిసోడ్ నేర్పే గుణపాఠంగా చెప్పక తప్పదు.

## ఆల్తుర్తిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మండల వ్యవసాయ శాఖాధికారి ఏ వాసు.**



**పొదలకూరు అక్టోబర్ 30 (వార్తాప్రభ)** మండలంలోని ఆల్తుర్తి గురవాయపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు జారీ చేశారు. కెఎన్ఎం1638 ను నవంబర్ మొదటి వారంలో, ఆర్ఎన్ఆర్ 15048 ను నవంబర్ 15 తర్వాత నారు వేయాలన్నారు. అలాగే ఒక కేజీ విత్తనాలకు సుడోమోనాస్ 10 గ్రాములు, ట్రైసైక్లోజోల్ 2 గ్రాముల చొప్పున కలిపి విత్తనశుద్ధి చేయడం ద్వారా రసం పీల్చే పురుగులను నివారించవచ్చన్నారు. అలాగే నారుమడి యాజమాన్య పద్ధతులైనటువంటి విత్తన ఎంపిక విత్తనశుద్ధి ఎరువుల ఎంపిక పురుగు మందుల వాడకం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఏడుకొండలు నాయక్ రత్నమ్మ దీప స్థానిక రైతులు పాల్గొన్నారు.

## టైక్వాండో చాంపియన్ కేబీఎన్ కళాశాల విద్యార్థి మధు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల టైక్వాండో ఛాంపియన్‌గా తమ కళాశాల విద్యార్థి మధు నిలిచాడని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి తెలిపారు. తమ కళాశాల విద్యార్థి కే మధు బంగారు పతకం సాధించి తమ కళాశాల కీర్తిని ఇనుమడింపజేశాడని పేర్కొన్నారు. కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల జరిగిన ఈ పోటీల్లో తమ విద్యార్థి బంగారు పతకం సాధించటమే కాకుండా జమ్మూకాశ్మీర్‌లో జరిగే ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయ టైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి మధును, తీర్చిదిద్దిన కళాశాల క్రీడా విభాగాధిపతి డీ హేమచంద్రరావులను హిందూహైస్కూల్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, డాక్టర్ కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 42 డివిజన్లో శివాజి ముదిరాజ్,ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వాల కార్యక్రమంలో పాల్గొన్న. నాగుల్ మీరా.





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి.ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్. సూచలమెరకు పశ్చిమ నియోజకవర్గ 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముఖ్య అతిథులుగా పాల్గొని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాగుల్ మీరా మాట్లాడుతూ 1983లో పేదల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి లక్షలాది కార్యకర్తలను సభ్యులుగా కలిగిన అతిపెద్ద పార్టీ తెలుగుదేశం పార్టీ అని గత 41 సంవత్సరాలుగా ప్రతి కుటుంబానికి అనేక విధాలుగా ఆదుకుంటూ రక్షణ కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నేటితరం యువత ఎంతో స్ఫూర్తిగా అన్ని నియోజకవర్గాల్లో యువత మహిళలు ఉద్యోగులు చేతివృత్తుదారులు తెలుగుదేశం పార్టీ నందు ఉత్సాహకులుగా సభ్యత్వాలుపొందుతున్నారని నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2040 కి భావితరాలకు వారి వేస్తున్న బాటనుఅనుసరిస్తున్నారని ఇది ముమ్మాటికి పేద బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు అండగా ఉండే ప్రభుత్వమే ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం ప్రవేశపడుతున్న సూపర్ సిక్స్ పథకాలనైతేనేమి, అనేక సంక్షేమ పథకాలు అయితేనేమి పేదలకు ఈ ప్రభుత్వం పైన పూర్తి నమ్మకం విశ్వాసం కలిగి ఉన్నారని అంతే నమ్మకంతో ఘనమైన విజయాన్ని తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని కట్టబెట్టి నారా చంద్రబాబు నాయుడుని 4వ సారి ముఖ్యమంత్రిగాఎన్నుకొన్నారని అదే నమ్మకంతో కోట్లాది ప్రజాబలం కలిగిన పార్టీ నేడు అన్ని నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని ప్రతి పేద కుటుంబానికి, ప్రతి ఒక్కరికి 100 రూపాయలు సభ్యత్వం చెల్లించి ఐదు లక్షల మేరకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సదుపాయాన్నితెలుగుదేశం పార్టీ ద్వారా వారు పొందగలుగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రజక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ శివ, డివిజన్ అధ్యక్షులు పోనుగుపాటి చిన్న సుబ్బయ్య, నాగోతి రామారావు, కొప్పుల గంగాధర్ రెడ్డి యూనిట్ ఇన్చార్జులు ఇరపాని హనుమంతరావు, కోడిబోయిన స్రవంతి, రెహమాన్ అన్ని బూత్ ల కన్వీనర్లు కేసనరమేష్ గౌడ్, బరిగొర్ల వెంకట్రావు, కందుల సుబ్రహ్మణ్యం, రామినేని శివ, మాతంగి రాజు, నట్టే దివాకర్,ఉంగరాలసత్యనారాయణ, పోతల శీను, అంకం ప్రకాష్, యడవల్లి సంధ్యా అలి, జైనుద్దీన్ అన్ని బూతు ఇన్చార్జీలు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎస్ఐ రాజేష్
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పి వేణుగోపాల్ నోవా బ్లడ్ బ్యాంక్ చైర్మన్ భాస్కర్ నాయుడు





**సంగం, అక్టోబర్ 30 (వార్తప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సీఐ వేమారెడ్డి, ఎస్సై రాజేష్ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్, నోవా బ్లడ్ బ్యాంక్ చైర్మన్ భాస్కర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సైలు,యువకులు, స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. పలువురిని సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వేణుగోపాల్ మాట్లాడుతూ రక్తదానం చేసే వాళ్ళందరూ హీరోలని. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆదుకోవాలని కోరారు. రక్తదానం చేయడం గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట, చేజర్ల ఎస్సైలు సైదులు, ప్రభాకర్, టిడిపి నాయకులు పట్టాభి, షేక్ బాబు , జనసేన నాయకులు భాస్కర్, అనీల్ , ప్రవేట్ కళాశాల కరస్పాండెంట్ మధారబాష, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీ ఎస్ ఆర్ కళాశాల్లో ముందస్తు ఉత్సాహంగ చైతన్య దీప్తుల శోభావళి దీపావళి వేడుకలు






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే భారతీయ పండుగలలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత,వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళిని బుధవారం పొట్టి శ్రీరాములుచలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉత్సాహంగ విద్యార్థులు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఎం.సీ.ఏ విభాగ ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఏర్పాటు చేసిన దీపావళిలో కళాశాల కార్యదర్శి సిఏ అమర సుధీర్ , కోశాధికారి కాజా రాఘవయ్య , ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలి శాస్త్రి పాల్గొనిమెల్లగా చల్లగా చూడు సత్యభామ మరియు కృష్ణుడి చేతిలో నరకాసురుడు చంపినందుకు అర్థం కాలేదు మరుసటి రోజుఅతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని, చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగాతెలియజేస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాదిపతులు పాల్గొన్నారు.డేటా సైన్స్ విభాగం వారి ఎంటర్టైన్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణం అంతా సాంప్రదాయ అలంకరణలు,రంగవల్లులతో కూడిన దీపాలంకరణ, పూర్తి చైతన్యవంతమైన మరియు రంగురంగుల వస్త్రధారణతో విద్యార్థులు, అధ్యాపకులుసంప్రదాయ దుస్తులు ధరించి పండుగ ఉత్సాహాన్ని నింపారు. ఈ వేడుకల్లో నరకాసుర వధ, దీపాలంకరణ కార్యక్రమం,సాంస్కృతిక ప్రదర్శనలు, ఫ్లాష్ మాబ్ నృత్య ప్రదర్శనలు మరియు సాంప్రదాయ దుస్తుల ప్రదర్శన పోటీలు ఉన్నాయి.కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో విద్యార్థులు సత్యభామ చేతిలో నరకాసురుడి వధ ఘటనను కళ్ళకు కట్టినట్లుగాచూపిస్తూ కృత్రిమంగా తయారుచేసిన నరకాసురుడిని దహన బలి చేసి ఆనంద కోలాహలంగా, ఫ్లాష్ మాబ్లో నృత్యాలతోచేసిన సందడి ఎంతగానో ఆకట్టుకున్నాయి.కళాశాలలోని వివిధ ఇంజనీరింగ్ విభాగాల మరియు ఎం.బి.ఏ విద్యార్థులు, ఎన్.యస్.యస్. యూనిట్, రోటరాక్ట్‌క్లబ్, హాబీస్ క్లబ్ సభ్యులు జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి అయిన దీపావళిని తమదైన శైలిలో ఎంతోఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులతో పాటు విభాగాధిపతులు మరియు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**చీకట్లు పారదోలి, వెలుగులను విరజిమ్మే దీపావళి ప్రజల జీవితాల్లో మరిన్ని ప్రగతి కాంతులు పూయించాలి విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగునేలపై నరకాసురుని ఏలుబడిలో ఇక్కట్ల పాలైన సమస్త ప్రజలు చీకటి పాలనకు స్వస్తి వాచకం పలికారు.అంధకారం తొలిగిపోయి..ఎన్డీయే కూటమి అధికారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో వెన్నెల వెలుగు తెలుగు లోగిళ్లలో ప్రసరిస్తుంది.రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తోంది. ఈ శుభ సమయంలో విచ్చేసిన..తొలి దివ్య దీపావళికి స్వాగతం..సుస్వాగతంఈ దీపాల పండుగ ప్రజల జీవితాల్లో సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు, తీసుకురావాలి. లక్ష్మీదేవి కృపాకటాక్ష వీక్షణాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరిపై వుండాలని ఎమ్ పి ఆకాంక్షించారు.

## రూ.2లక్షల యాభై వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్.వో.సి అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ సితార సెంటర్ రామరాజు నగర్ కి చెందిన చుక్కా నాగరాజు తన బైపాస్ సర్జరీ కోసం తక్షణ ఆర్థిక సాయంకై సీఎంఆర్ఎఫ్ కింద లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.వో.సి) కి ఎంపి కేశినేని శివనాథ్ సాయంతో ఆర్జీ పెట్టుకున్నారు...మంజూరైన రూ.2 లక్షల యాభై వేల రూపాయల ఎల్.వో.సి ని బుధవారం చుక్కా నాగరాజు కుమారుడు చుక్కా రాజ్ కుమార్ కి ఎంపి కార్యాలయ సిబ్బంది అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వో.ఎస్.డి వెంకటరత్నం, లైజనింగ్ ఆఫీసర్ వి.మోహనరావు, బాలినేని మోహనరావు పాల్గొన్నారు.

## “విజేత” లో ఘనంగా దీపావళి సంబరాలు



**పొదలకూరు అక్టోబర్ 30 (వార్తాప్రభ)** పట్టణంలోని విజేయత స్కూల్ లో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కాకరవత్తులు చిచ్చుబుడ్లు వెలిగించి తోటి విద్యార్థులతో సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి కామాక్షి మాట్లాడుతూ మనుషుల లోని అజ్ఞానపు చీకట్లు తొలగించి సన్మార్గం వైపు నడవాలని దీపపు వెలుగు తెలియజేస్తుందని పేర్కొన్నారు. దీపావళి రోజున విద్యార్థులం దరూ ఒక దీపం వెలిగించాలని ఆ దీపపు వెలుగు మానవత్వంతో సన్మార్గం వైపు దారి చూపే వెలుగు కావాలని సూచించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.దీపావళి పండుగ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలను పరిశీలించిన అధికారులు

- బాణసంచా దుకాణాల వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, ఇంచార్జి తహసిల్దార్ సంధ్య






**సంగం, అక్టోబర్ 30 (వార్తప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం లో దీపావళి సందర్భంగా ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాలను సీఐ వేమారెడ్డి, తహసిల్దార్ సంధ్య, ఎస్సై రాజేష్ పరిశీలించారు. దుకాణాల వద్ద యజమానులు నియమ నిబంధనలు పాటించారా లేదా అని పరిశీలించారు. తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని, నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. దుకాణాల వద్ద లైసెన్సులను పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తుగా అగ్ని నియంత్రణకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన విజయవాడ నగరపాలక సంస్థ మేయం రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర ప్రజలకు దీపావళి సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి కమిషనర్ ధ్యాన చంద్ర. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ



మార్గదర్శకాలు పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగను సురక్షితంగా, హరిత బాణసంచా కాల్చుకోవాలని, వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని సూచించారు. టపాసులు కాల్చుకునే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ సంతోషకరంగా దీపావళి పండుగను జరుపుకోవాలని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## ఠాగూర్ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు

**అనుమసముద్రంపేట అక్టోబర్ 30 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలసి ముందస్తు దీపావళి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగవల్లులు వేసి దీపాలను వెలిగించి వివిధ రకాల టపాకాయలను కాల్చి నరకాసురుని బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె దొరస్వామి రెడ్డి కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఊరు మారినా...ఉనికి మారని నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ఉద్యమాలు!

● దేశవ్యాప్తంగా మహిళల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన దీక్ష ● మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,హత్యలు అమానుష చర్యలు చూడలేక కళ్ళకు గంతలు లో నిరసన



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా మహిళలు హక్కులు కోసం చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కోసం నిరంతరం పోరాడుతూ ...రిలే నిరాహారదీక్ష దీక్షలు, పాదయాత్ర లు చేపట్టిన నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ఆంధ్రా ప్యారిస్ తెనాలిలోని ఆటో నగర్ లో ఉన్న తన కార్ఖానా నే వేదికగా చేసుకొని బుధవారం కళ్ళ గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్టఅధ్యక్షులు, నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీనాగరాజన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన జనవరి 30వ తేదీని జ్ఞాపకంచేస్తూ ప్రతినెలా 30వ తేదిన తాను కళ్ళకు గంతలతో నిరసన తెలియజేస్తూ వస్తున్నానని చెప్పారు. ప్రజలకు మంచి విద్య, వైద్యం అందజేయడం తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందనిఆయన అన్నారు. వీధికొక్క గాంధీ తయారైతేనే గాని భారతదేశం మళ్ళీ ప్రజాస్వామ్య యుతంగా తయారు కాగలదని అభిప్రాయపడ్డారుతాను ఎక్కడున్నా తన ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో,దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బంగారు భారతి,నేటి గాంధీ సతీమణి శ్రీమతి ఆర్ ఎన్ శివరంజని, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి అక్టోబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయని దారపనేని ఆకాంక్షించారు.

# మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

## సీఐ ఎం భీమా నాయక్




**కనిగిరి అక్టోబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మించి అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మద్యం షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లో బెల్ట్ షాపులు నిర్వహించకుండా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చేనెల 10వ తేదీ లోపు షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అధిక ధరలకు మద్యం అమ్మిన, బెల్టు షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని మద్యం షాపుల నిర్వాహకులకు సీఐ ఎం భీమానాయక్ హెచ్చరించారు.

# లద్దాఖ్‌లో భారత్, చైనా బలగాల ఉపసంహరణ పూర్తి..!

**ఢిల్లీ:** తూర్పు లద్దాఖ్‌లోని డెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో భారత్, చైనా బలగాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయినట్లు సైనిక వర్గాలు తాజాగా వెల్లడించాయి. స్థానిక కమాండర్ల స్థాయిలో చర్చలు కొనసాగుతాయని..ఇరువర్గాలు గురువారం మిఠాయిలు పంచుకోనున్నట్లు తెలిపాయి.ఎల్‌ఏసీ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ.. ఇటీవల భారత్, చైనాల మధ్య గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే లద్దాఖ్‌లోని డెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో భారత్, చైనా బలగాల ఉపసంహరణ పూర్తయింది. ఇటీవల భారత్, చైనా మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా కీలక ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైనికులు తమ మౌలిక సదుపాయాలను, ఇతర సామగ్రిని వెనక్కి తీసుకున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఇరు దేశాల మధ్య కుదిరిన గస్తీ ఒప్పందం ప్రకారం.. అక్టోబర్ 29 లోగా బలగాలను ఉపసంహరించుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపాయి. దీంతో 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు.



# రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ చంద్ర పునేఠా



**అమరావతి, అక్టోబర్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా బుధవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పునేఠా (రిటైర్డ్ ఐఏఎస్) ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషనర్‌గా నియమించింది. అంతకు ముందు పునేఠా 2019 వరకూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేశారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టక ముందు పునేఠా సీసీఎల్ఏ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. 1984 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన పునేఠా కడప జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్‌గా తన వృత్తిని ప్రారంభించి ఉమ్మడి రాష్ట్రం లో పలు కీలక శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ పోస్టు గతకొంత కాలంగా ఖాళీగా ఉండడంతో రెండు రోజుల క్రితం పునేఠాను కమిషనర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారం జారీ చేశారు. రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ హోదాలో అనిల్‌చంద్ర పునేఠా రెండేళ్ల పాటు విధులు నిర్వహించనున్నారు. అంతకు ముందు పునేఠా ఉత్తరాఖండ్ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ గా మూడేళ్లపాటు విధులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ శాఖలో సిసియల్ఎ కమిషనర్ గా పనిచేసిన కాలంలో పలు సంస్కరణ చేపట్టి కేంద్ర ప్రభుత్వం నుండి అనేక జాతీయ స్థాయి అవార్డులను అందుకున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ గా



పనిచేసిన సమయం లోను అనిల్ చంద్ర పునేఠ ఈ రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలు పొందారు. ఇప్పటి వరకూ రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని విజిలెన్స్ కేసులను పరిష్కరించే అవకాశం ఉంటుంది. రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ చంద్ర పునేఠాను పలువురు అధికారులు, రాష్ట్ర సచివాలయ ఉద్యోగులు అభినందించారు.

# క్లీన్ ఆంధ్ర ప్రదేశ వాహనంలో మంటలు పొగలు!!!




## తృటి లో తప్పిన ప్రమాదం

**మచిలీపట్నం అక్టోబర్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పదవి డివిజన్ సుకర్లాబాద్ నందు క్లీన్ ఆంధ్రప్రదేశ్ వాహనాలునికి తృటిలో తప్పిన ప్రమాదం. ప్రతిరోజు శానిటేషన్ వర్కర్లు రోడ్లను శుభ్రం చేసి చెత్తను రోడ్డు పక్కన కుప్పగా పేర్చి నిప్పంటించి తగలపేడుతున్నారు. పదో డివిజన్ వివిధ ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా శానిటేషన్ మున్సిపల్ సిబ్బంది ఇదే పని చేస్తున్నారు. 10వ డివిజన్ తెలుగు చర్చి ఎదురుగా ఉన్న ప్రాంతంలో చెత్త ఎక్కువగా ఉండటంతో నిప్పు పెట్టకుండా అక్కడ ఉన్న మొత్తం చెత్తను క్లీన్ ఆంధ్రప్రదేశ్ వాహనంలో వేశారు. గత కొన్ని రోజులుగా చెత్తకు నిప్పిపెట్టడంతో ఆ చెత్తలో ఉన్న నిప్పు ఆరకుండా రగులుతూ ఉన్న దానిని గమనించుకోకుండా సిఎపి(క్లీన్ ఆంధ్రప్రదేశ్ వెహికల్) వాహనంలో వేయటంతో ఒక్కసారి బండిలో ఉన్న మొత్తం చెత్తకు నిప్పు అంటుకుని మంటలు,పొగ చెలరేగాయి.ఎక్కువగా పొగ రావడంతో స్థానికులు భయాందోళన చెందారు. చుట్టుపక్కల ఉన్న వారు ఒక్కసారిగా కేకలు వేయడంతో, డ్రైవర్ అప్రమత్తమై పొగ మంటలు వచ్చిన ఆ క్యాప్ వాహనాన్ని పొగతో రోడ్లపై నడుపుతూ వెళ్ళారు. ఆ వాహనం నుండి పొగలు మంటలు చూసి ప్రజలు ఏమైందోనని భయాందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది ఆ వాహనంలో ఉన్న చెత్తను ఆర్సిఎం స్కూల్ పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో పడేసి నిప్పును అర్పారు. ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడంతో ఒక్కసారిగా అక్కడ ఉన్నవారందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త నుండి ప్రభుత్వం సంపద (ఇంధనం, కరెంట్) లాంటివి సృష్టిస్తున్న తరుణంలో 10వ డివిజన్లో ఉన్న మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది చెత్తను తగలబెట్టకుండా డంపింగ్ యార్డ్ కు తరలించవలసిందిగా, భూమిలో కలిసిపోయే (ఆకులు చెట్లు కొమ్మలు) చెత్తను తగలబెడుతున్న వారికి అవగాహన కల్పించాలని, ఆదేశాలను బేఖాతరు చేస్తూ తగలబెడుతున్న శానిటేషన్ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ లో ముందస్తుగా దీపావళి వేడుకలు




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లో ముందస్తుగా దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులు టపాసులు పే లుస్తూ స్వీట్స్ తినిపించుకొని తమ సంతోషాన్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు... భవిత స్పెషల్ నీడ్ స్పెషల్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నందు ప్రతి పండుగను వేడుకను మతాలకతీతంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహంతో పాటు సమానత్వాన్ని చాటి చెప్పేవిధంగా ప్రతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జె సునీత తెలిపారు... సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు అవసరమైన స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ ఆక్యుపేషన్ థెరపీ వంటి సేవలను అందిస్తున్నట్లు భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జె .సునీత తెలిపారు... భవానిపురంలో ఏర్పాటు చేసిన సెంటర్ ను ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులు,తల్లి తండ్రులు వినియోగించుకోవాలని కోరారు ...ప్రత్యేక అవసరమైన విద్యార్థులను సమాజంలో సామాన్య విద్యార్థుల్లాగా తీర్చిదిద్దడంతోపాటు వారిలో తెలివితేటలను పెంపొందించడం సామాన్య పిల్లలుగా వారి పనులు వారు చేసుకునే విధంగా శిక్షణ అందిస్తున్నామని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు... అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు వారికి అవసరమైన సేవలను అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు...సెంటర్ సేవలు వినియోగించుకునేందుకు 9985951397 నెంబర్ ను సంప్రదించాలని సునీత కోరారు... దీపావళి వేడుకల్లో ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# హసీనా హయాంలో.. ధిక్కరిస్తే చీకటి జైలుకే?

**ఢాకా** రిజర్వేషన్లపై విద్యార్థుల ఆగ్రహానికి గురై పదవి నుంచి వైదొలిగిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమెపై ప్రస్తుత బంగ్లా ప్రభుత్వం అరెస్టు వారెంటు జారీ చేసింది. ఈ క్రమంలో ఆమెకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పే వారిని 'హౌస్ ఆఫ్ మిర్రర్'గా పిలిచే చీకటి జైళ్లలో బంధించారనే ఆరోపణలు ఉన్నాయి. వారిలో కొందరు చనిపోగా.. వందలాది మంది కనిపిం చకుండా పోయారనే వాదన ఉంది. వీటికి సంబంధించిన సంచలన విషయాలతో ది న్యూయార్క్ టైమ్స్ తాజా కథనం ప్రచురించింది. బంగ్లాదేశ్ ప్రధానిగా 2009లో షేక్ హసీనా అధికారం చేపట్టిన తర్వాత.. ప్రభుత్వ వ్యతిరేక శక్తులపై అణచివేత మొదలుపెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహిం చినా, నిరసనలో భాగంగా రోడ్లను నిర్బం ధించినా.. ఆందోళనకారులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకునేవి. వీరిని ఎటువంటి విచారణ లేకుండా రహస్య జైళ్లలో ఉంచేవారు. 2009 నుంచి దాదాపు 700 మంది అదృశ్య మైనట్లు మానవ హక్కుల సంఘాల అంచనా. వాస్తవంగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండొచ్చని వాదన.ఏమిటీ ఐనాఘర్? : బంగ్లాదేశ్ సైన్యం భూగ ర్భంలో అనేక రహస్య నిర్బంధ కేంద్రాలను నిర్మించింది. వీటినే 'ఐనాఘర్'గా పిలుస్తారు. ఇందులో ఉండే ఖైదీలు తమను కాకుండా మరో వ్యక్తిని చూడలేరు. అందుకే వాటిని 'హౌస్ ఆఫ్ మిర్రర్'గా వ్యవహరిస్తారు. కిటికీలు కూడా ఉండవు. చేతికి ఎప్పుడూ సంకెళ్లు ఉంటాయి. వరుసగా గదులు ఉన్నప్పటికీ.. ఒకరినొకరు చూసుకునే వీలుం డదు. ఓ మూలకు టాయిలెట్లు ఉంటాయి. ప్రతి సెల్‌లో ఎగ్జాస్ట్ ఫ్యాన్ మాత్రం ఉంటుంది. బయట ప్రపంచానికి సంబంధించి ఏ చిన్న వార్త కూడా జైలర్లు ఖైదీలకు చెప్పరు. వీటి నిర్వహణను సైన్యానికి చెందిన నిఘా విభాగం చూసు కుంటుంది. ఇక్కడ ఖైదీలు టార్చర్ అనుభవిం చాల్సిందే. తరచూ వైద్య పరీక్షలు, ఐదారు నెలలకొకసారి జుట్టు కత్తిరించడం చేసి నప్పటికీ.. ఖైదీలను మానసికంగా హింసిం చడమే సైన్యం ఉద్దేశం అని ది న్యూయార్క్ టైమ్స్ తాజా కథనంలో పేర్కొంది. బంగ్లాదేశ్‌కు చెందిన అహ్మద్ బిన్ ఖాసిం ఓ న్యాయవాది. దాదాపు ఎనిమిదేళ్లు అందులో గడిపిన ఆయన.. ఇటీవల బయటకు వచ్చారు. కళ్లకు గంతలు, చేతులకు బేడీలతో బయటకు తీసుకువచ్చారని.. తొలిసారి స్వచ్ఛమైన గాలి పీల్చుకున్నానంటూ ఓ అంతర్జాతీయ మీడి యాతో చెప్పాడు. ఇలా ఈ రహస్య జైళ్లకు సంబంధించిన అనేక మంది ఖైదీలు బయటకు చెప్పినప్పటికీ.. అవి ఉన్న ప్రాంతం గురించి మాత్రం కచ్చితంగా చెప్పలేకపోవడం గమనార్హం.

మధుమేహ నిరోధక మాసం సందర్భంగా .....

# "గుంటూరు లో అత్యంత రాయితీతో డయాబెటిక్ పరీక్షలు"

**గుంటూరు టౌన్ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ మధుమేహం నిరోధక మాసం సందర్భంగా ...ఎస్. హెచ్ .ఓ .హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రజల, మధుమేహ బాధితుల ప్రయోజనార్థం అత్యంత తక్కువ ఖర్చుతో డయాబెటిక్ ప్రొఫైల్ పరీక్షలు, ఉచిత వైద్య శిబిరాలు, శాస్త్రీయ అవగాహన సభలు నిర్వహిస్తున్నట్లు హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సేవ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మధుమేహం ,బి.పి బారిన పడినవారికి ,బీ.పీ , మధుమేహం వచ్చాయేమోనని అనుమానం ఉన్నవారికి ఈ కంప్లీట్ డయాబెటిక్ ప్రొఫైల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రొఫైల్ లో శరీరంలోని అన్ని అవయవాల పరీక్షలతో పాటు 3 నెలల యావరేజ్ బ్లడ్ షుగర్ (హెచ్ బి ఏ 1సి),లిపిడ్ ,లివర్ థైరాయిడ్, కిడ్నీ పరీక్షలతో పాటు విటమిన్ -డి ,విటమిన్ బి12 తదితర పరీక్షలు ,ఉచిత వైద్య సలహాలు మొత్తం కలిసి 86 పరీక్షలు కేవలం రు.1250/- లకే అందిస్తున్నామన్నారు. ఈ సదుపాయాన్ని వినియోగించుకో దలచిన వారు గుంటూరు బ్రాడీపేట 2వ లైన్ లో గల ఎస్. హెచ్ .ఓ భవనంలో , కొత్తపేటలోని రామిరెడ్డి తోట 2వ లైన్ లో గల ధర్మభవన్లో ...గుంటూరు నగరంలో డయాబెటిస్ శాస్త్రీయ అవగాహన సభలు, సమావేశాలు నిర్వహించదల్చిన వారు 9848391212 నెంబర్ లో సంప్రదించవచ్చని హెచ్ ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ టీ సేవ కుమార్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# నాయి బ్రాహ్మణ ఆచార్యులను వైస్ ఛాన్సలర్లుగా నియమించాలి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య డిమాండ్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 17విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్ నియామకం సందర్భంగా సమాజంలో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఆచార్యులకు కూడా అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం'ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ప్రజాస్వామ్య పద్ధతిలో వైస్ ఛాన్సలర్ నియామకానికి ఉత్తర్వులు జారీ చేయటం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిపోయిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు ఒక్కరు కూడా చట్టసభలో ప్రవేశించలేదని , సామాజికంగా తీవ్ర వివక్షతకు గురవుతున్నారు . ఈ స్థితిలో కనీసం రాజ్యాంగ పదవి అయినా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గా వారికి అవకాశం ఇవ్వాలని కోరారు . నిబంధనల ప్రకారం వైస్ ఛాన్సలర్ పదవికి నాయి బ్రాహ్మణ సామాజిక వర్గంలో నలుగురు ఆచార్యులకు అర్హత ఉన్నది , ఆ నలుగురిలో ఒకరికిఅవకాశం ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం వైస్ ఛాన్సలర్ నియామకంలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చిందని, బీసీల పక్షపాతి ఆయన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీలలో అత్యంత వెనకబడిన నాయి బ్రాహ్మణులకు కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు .

# "నాగార్జున" లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు





**పొదలకూరు అక్టోబర్ 30 (వార్తాప్రభ)** పట్టణంలోని విజేయత స్కూల్ లో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కాకరవత్తులు చిచ్చుబుడ్లు వెలిగించి తోటి విద్యార్థులతో సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల మాట్లాడుతూ మనుషులలోని అజ్ఞానపు చీకట్లు తొలగించి, సన్మార్గం వైపు నడవాలని దీపపు వెలుగు తెలియజేస్తుందని పేర్కొన్నారు. దీపావళి రోజున విద్యార్థులం దరూ ఒక దీపం వెలిగించాలని ఆ దీపపు వెలుగు మానవత్వంతో సన్మార్గం వైపు దారి చూపే వెలుగు కావాలని సూచించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.దీపావళి పండుగ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అణు పరీక్షకు ఉత్తర కొరియా సన్నాహాలు..

**బ్రస్సెల్స్/ సియోల్:** ఉత్తర కొరియాతన ఏడో అణు పరీక్షకు సన్నాహాలు పూర్తి చేసినట్లు సమాచారం అందిందని దక్షిణ కొరియా పేర్కొంది. ఈమేరకు తమ దేశ మిలిటరీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చట్టసభ సభ్యులకు వివరాలు అందజేసినట్లుగా తెలిపింది. అమెరికాలోని లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణిని పరీక్షించేందుకూ ఆ దేశం సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది. ఉత్తర కొరియా ఈశాన్య పట్టణం పుంగ్గే-రిలోని టెస్టింగ్ గ్రౌండ్‌లో అణు పరీక్షను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేసిందని.. టన్నెల్ నంబర్ 3 వద్ద పేలుడు జరిగే అవకాశం ఉందని ఏజెన్సీ పేర్కొంది. అణు పరీక్ష నవంబర్‌లో ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందని తెలిపింది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి మద్దతుగా ఉత్తర కొరియా రష్యాకు పంపిన వేలమంది సైనికులను రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఇప్పటికే మోహరించిందని..ఇదంతా చూస్తుంటే యుద్ధానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. కాగా ఈ నెల ప్రారంభంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ మాట్లాడుతూ వాషింగ్టన్, దాని మిత్రదేశాలపై ఒత్తిడిని పెంచడానికి అమెరికా ఎన్నికలు జరగనున్న సమయంలో అణు, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి పరీక్షలు చేపట్టాలని ఉత్తరకొరియా చూస్తోందని ఆరోపించారు. ఇటీవల ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మే చివరివారం నుంచి దక్షిణ కొరియా గగనతలంపైకి వేల సంఖ్యలో చెత్త బెలూన్లు పంపింది. ఈక్రమంలోనే దక్షిణ కొరియాతో తమకున్న సరిహద్దును పూర్తిగా మూసివేస్తున్నట్లు కిమ్ సర్కారు నిర్ణయించింది. అందులోభాగంగా ఇరుదేశాలను కలిపే రోడ్లు, రైల్వే మార్గాలను ఉత్తర కొరియా బాంబులతో పేల్చివేసింది. మరోవైపు ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి నిఘాను పెంచింది. కాగా రష్యా-ఉక్రెయిన్‌కు మధ్య యుద్ధం జరుగుతున్న సమయంలో రష్యాకు మద్దతుగా పెద్ద సంఖ్యలో ఉత్తర కొరియా సైనికులు ఆ దేశానికి వెళ్లడాన్ని దక్షిణ కొరియా తీవ్రంగా వ్యతిరేకించింది.

# అనురాగ్ ప్రత్యేక అవసరాల పాఠశాలలో లో ఘనంగా దీపావళి సంబరాలు



**కాప్రా అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** నేడు కాప్రా యెల్లారెడ్డి గూడ యందు కల అనురాగ్ పాఠశాల నందు దీపావళి వేడుకలను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భముగా సిబ్బంది, ఒకేషనల్ విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణమును రంగు రంగు ల రంగవల్లులతో మరియు పూల తోరణాలతో అందంగా అలంకరించారు. సాయంత్రము 6.00 గంటలకు అటాచి సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ మేకల శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భ ముగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ముందుగా అందరికి దీపావళి శు భాకాంక్షలు తెలిపి, ఈ సంవత్సరము దీపావళి పర్వదినాన్ని అనురాగ్ తో కలిసి జరుపుకుంటున్నందుకు ఎంతో సంతోష ముగా వున్నదని తెలిపారు. ముందుగా కుమారి ఓమన మరియు కుమారి సాయి శివాని లక్ష్మి దేవి అలంకారముతో దివ్వెలను వెలిగించారు. తదుపరి విద్యార్థు లు స్వయంగా పెయింటింగ్ వేసిన



దివ్వెలను పాఠశాల ప్రాంగణం అంతా అలంకరించి వెలిగించారు. డా. రామ్, శ్రీమతి బిందు మరియు సిబ్బంది ప్రత్యేక పిల్లలతో కలిసి చిచ్చుబుడ్డి మరియు కాకరవత్తులను ఎంతో ఉత్సాహంగా కాల్చారు. కుమారి ఓమన మరియు కుమారి సాయి శివాని ధరించిన లక్ష్మి దేవి అలంకారము అందరిని ఆకట్టుకున్నాయి. డా. రామ్ ఈ సందర్భముగా స్వీట్స్ ని పంచిపెట్టారు.

# టీటీడీ ఛైర్మన్ గా ఆధ్యాత్మికవేత్త, సేవా తత్పరులు, టీవీ5 అధినేత బి ఆర్ నాయుడు

**విజయవాడ, అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నూతన చైర్మన్ గా బొల్లినేని రాజగోపాల్ నాయుడు ( 72 సం) నియమితులయ్యారు. టీవీ5 చైర్మన్ గా ఇరు తెలుగు రాష్ట్రాలకు సుపరిచితులైన బిఆర్ నాయుడు స్వయంకృషి, పట్టుదల, ఆధ్యాత్మిక నిబద్ధతకూ ప్రతీక. మీడియా సంస్థ యజమానిగా, వ్యాపారవేత్తగా, సామాజిక కార్యకర్తగా, రాజకీయ స్పృహ ఉన్న పౌరుడిగా బీఆర్ నాయుడు సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు చైర్మన్ గా బిఆర్ నాయుడు నియామకాన్ని ఆమో దించి అభినందనలు తెలిపారు.



**నేపథ్యం:** చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం దిగువ పూనేపల్లి గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శ్రీ బి ఆర్ నాయుడు చిన్నతనం నుంచి పట్టుదల స్వయంకృషితో ఎదిగారు. తల్లిదండ్రులు మునిస్వామి నాయుడు- లక్ష్మిల ఆరుగురు సంతానంలో చివరివాడైన బి ఆర్ నాయుడు చిన్నతనం నుంచి ఏదో సాధించాలన్న తపనతో కృషి చేసేవారు. స్థానికంగా చదువు పూర్తి చేసిన శ్రీ నాయుడు తరువాత సాంకేతిక విద్య నేర్చుకొని బీహెచ్ఈఎల్ - హైదరాబాదులో ఉద్యోగంలో చేరారు. యువ ఉద్యోగిగా బీహెచ్ఈఎల్ సాంస్కృతిక, సాహిత్య విభాగాల్లోనూ చాలా చురుకుగా పనిచేశారు. 12 వేలమంది ఉద్యోగులు ఉండే బిహెచ్ఇఎల్ సంస్థలో లిటరరీ సెక్రటరీగా, సాంస్కృతిక కార్యదర్శిగా చురుకైన పాత్ర పోషించారు. ఉద్యోగుల తరఫున సాహిత్య సాంస్కృతిక అంశాలపై ఒక ప్రత్యేక పక్ష పత్రిక కూడా బిఆర్ నాయుడు నడిపారు. ఉద్యోగుల వెల్ఫేర్, ఇతర అంశాలపై కూడా చాలా సామాజిక స్పృహతో మెలిగేవారు. బి ఆర్ నాయుడు సతీమణి విజయలక్ష్మి కూడా బీహెచ్ఈఎల్ లోనే పనిచేసారు. బిహెచ్ఇఎల్ లో పనిచేస్తున్న సమయంలోనే ఎన్టీ రామారావు రాజకీయ రంగ ప్రవేశాన్ని బలంగా కోరుకున్నారు. ఎన్టీఆర్ మొదటిసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆయనను పదవి నుంచి తప్పించేందుకు జరిగిన ప్రయత్నాలను బీఆర్ నాయుడు చాలా తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ కొనసాగాలని కోరుతూ "ప్రజాస్వామ్య పునరుద్ధరణ" పేరున జరిగిన భారీ సభలు, ర్యాలీలు నిర్వహించిన సమయంలోనే శ్రీ బి.ఆర్ నాయుడు శక్తి వంచన లేకుండా చేసిన కృషితో చంద్రబాబుకు దగ్గరయ్యారు. అప్పటినుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ స్థానికంగా ప్రజా ప్రతినిధిగా కూడా పనిచేశారు. నిరంతర కృషివలుడైన బీఆర్ నాయుడు తర్వాత తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వ్యాపార రంగంలో ప్రవేశించారు. ట్రావెల్ క్లబ్ పేరున ఎయిర్ టికెట్ వ్యాపారంలో ప్రవేశించిన బిఆర్ నాయుడు అంచలంచలుగా ఎదుగుతూ తర్వాత టీవీ5, హిందూ ధర్మం, నూజెన్ హెర్బల్స్ లాంటి సంస్థలను స్థాపించి తన వ్యాపారాన్ని విస్తరించారు.

**టీవీ5:**విద్యార్థి దశ నుంచి రాజకీయాలు , సామాజిక అంశాల పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తిగా ప్రజలకు నిష్పాక్షిక మీడియా అవసరాన్ని గుర్తించి టీవీ5 తెలుగు న్యూస్ ఛానల్ ని ప్రారంభించారు. 2007 గాంధీ జయంతి రోజున ప్రారంభమైన టీవీ5 తమ మూల సిద్ధాంతమైన కూడు,గూడు, గుడ్డ, విద్య, వైద్యం ఇలాంటి అంశాలపై పూర్తి నిబద్ధతతో పనిచేస్తోంది. ప్రభుత్వం ఏదైనా ప్రజా సమస్యలపై మొక్కవోని నిబద్ధతతో ప్రజల పక్షాన నిలిచింది. కొన్నిసార్లు ప్రభుత్వాలు తనపై, తన మీడియా సంస్థపై, ప్రత్యక్షంగా పరోక్షంగా కక్ష సాధింపులకు దిగినా బిఆర్ నాయుడు ఏమాత్రం వెరవకుండా ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ధైర్యంగా నిలబడ్డారు. వార్తా ప్రసారాలతో తెలుగు ప్రజలకు చేరువైన టీవీ5 తరువాత టీవీ5 కన్నడ, టీవీ5 యూఎస్ఏ, హిందూ ధర్మం లాంటి నూతన చానల్లను స్థాపిస్తూ ప్రజలకు మరింత చేరువైంది.

**అమరావతి ఉద్యమానికి గొంతుక :** తెలుగు రాష్ట్రాల ప్రగతిని, ప్రజాస్వామ్య విలువలను కాంక్షించే శ్రీ నాయుడు. కేవలం ఓ ఛానల్ యజమానిగా మాత్రమే ప్రజాసమస్యలను వినిపించేందుకు పరిమితం కాలేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ కు ఓ ప్రపంచ స్థాయి నంగరం రాజధాని ఉండాలనే విధానాన్ని బలంగా సమర్థించారు. అమరావతి రాజధాని కలను గత ప్రభుత్వం తుంచేందుకు చేసిన ప్రయత్నాన్ని బీఆర్ నాయుడు నిర్భీతిగా వ్యతిరేకించారు. అమరావతి రాజధాని ఉద్యమాన్ని సమర్థించినందుకు నాటి ప్రభుత్వం 70 ఏళ్ల వయసులో తనపై రాజద్రోహం కేసులు మోపినా మొక్కవోని ధైర్యంతో ప్రజల పక్షాల నిలిచారు. అనేక ప్రజావ్యతిరేక విధానాలను టీవీ 5 ద్వారా ఎండగట్టి నందుకు బీఆర్ నాయుడు ఆర్థికంగా, వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులు పడాల్సివచ్చినా ఏనాడూ వెనకడుగు వేయలేదు.

**ధర్మం:** స్వతహాగా వెంకటేశ్వర స్వామి భక్తుడైన శ్రీ బీఆర్ నాయుడు ముందు నుంచీ ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించే విధంగా హిందు ధర్మ ప్రచార నిమిత్తం "హిందూ ధర్మం" పేరుతో 2018 సం.లో ఓ ప్రత్యేక ఆధ్యాత్మిక ఛానల్ స్థాపించారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పుణ్యక్షేత్రాల నుంచి జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వివిధ క్షేత్రాల మహాతమ్యాలు, దేశంలోని అందరు పీఠాధిపతుల ప్రబోధాలను హిందూ ధర్మం ప్రత్యేకంగా ప్రసారం చేస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను హిందూ ధర్మం ద్వారా యావత్ తెలుగు ప్రజలకు చేరువచేసే ప్రయత్నం బీఆర్ నాయుడు చేస్తున్నారు.

**శివపార్వతుల కళ్యాణం:** తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ హిందూ భక్తుడికీ అత్యంత ప్రీతిపాత్రమైన శివపార్వతులు కళ్యాణం నిర్వహణ బీ ఆర్ నాయుడు కుటుంబానికి చాలా ప్రత్యేకమైనది. ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో టీవీ5- హిందూధర్మం ఛానళ్లు సంయుక్తంగా నిర్వహించే శివపార్వతులు కళ్యాణం అత్యంత ప్రతిష్టాత్మంకంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా వ్యయ ప్రయాసలకు ఏమాత్రం వెరవకుండా సుప్రసిద్ధ కాశీ మహాక్షేత్రం మొదలు కర్ణాటకలోని దావణగెరె నుంచి తెలుగు రాష్ట్రాల్లో ని 12 ప్రదాన పట్టణాల్లో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులకు పూర్తి ఉచితంగా పూజా, ప్రసాదాలు అందించడంతో పాటు వారిని పూర్తిగా ఆధ్యాత్మిక లోకంలో ఓలలాడిస్తూ హిందూధర్మ ప్రచారంలో తనవంతు పాత్రను ఈ కార్యక్రమం ద్వారా బీఆర్ నాయుడు పుష్కరకాలంగా చేస్తున్నారు.

**సామాజిక సేవ:**కేవలం ఒక మీడియా అధిపతి గాను వ్యాపారవేత్తగాను మాత్రమే కాకుండా బిఆర్ నాయుడు సామాజిక సేవ రంగంలోనూ తనదైన పాత్ర పోషిస్తున్నారు. శ్రేయ ఫౌండేషన్ పేరుతో ఇరు తెలుగు రాష్ట్రాల్లోని అనేకమంది పేదలకు గ్రహణమొర్రి, కంటి ఆపరేషన్లు వంటి సేవలు ఉచితంగా అందించారు. కోవిడ్ సమయంలో ఇబ్బందులు పడిన వందలాదిమంది పేదలకు బిఆర్ నాయుడు తన సంస్థ ద్వారా భూరి విరాళాలు అందించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టబోతున్న బి.ఆర్ నాయుడు వెంకటేశ్వర స్వామి సేవకు ఎప్పుడో అంకితమయ్యారు. చిత్తూరు జిల్లాలోనే పుట్టి పెరిగిన వ్యక్తిగా, చిన్నతనం నుంచి వెంకటేశ్వరుడి దైవ సన్నిధానంలో జరుగుతున్న కార్యకలాపాలను స్వయంగా తెలిసిన స్థానికుడిగా ఈ పదవి కి బిఆర్ నాయుడు అన్ని విధాలుగా అర్హులు. దేవస్థాన ధార్మిక కార్యకలాపాలు, ఆగమ శాస్త్రాల ప్రాధాన్యత, హిందూ ధర్మ పరిరక్షణ, భక్తుల మనోభావాలు స్థానికుల అవసరాలు అన్నీ తెలిసిన వ్యక్తిగా టిటిడి బోర్డు చైర్మన్గా తన లభించే ఈ పదవిని పూర్తి చిత్తశుద్ధితో నిర్వహిస్తానని బిఆర్ నాయుడు చెప్పారు. ముఖ్యంగా గడిచిన ప్రభుత్వ కాలంలో ఏడుకొండల వాడి సాక్షిగా జరిగిన అనేక తప్పుడు నిర్ణయాలను సరి చేయడం, దేవస్థాన అభివృద్ధి, వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని సామాన్యుడికి సైతం సులువుగా అందించే మార్గం వేసిన తన ప్రాధాన్యత అని నాయుడు చెప్పారు. తన పదవీకాలంలో పూర్తి పారదర్శకత, ధార్మిక చిత్తశుద్ధితో వెంకటేశ్వర స్వామి సేవ చేసేందుకు కంకణబద్ధున్నై ఉన్నానని బిఆర్ నాయుడు తెలిపారు.

# కుల గణనపై ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి - జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశం




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ)** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక విద్యా ఉద్యోగ రాజకీయ కుల గణనపై క్షేత్ర స్థాయిలో నవంబరు 5-20 ఇంటింటి సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని శేరిలిం గంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు.సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తున్నదని ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి వివరాలను అందచేయాలని కోరారు. నవంబరు 1-20 వ తేదీ వరకు జోన్ వ్యాప్తంగా 1,73,066 నివాసాలలో నిర్వహించాల్సిన సమగ్ర సర్వేపై జోనల్ కార్యాలయంలో బుధవారం ఎన్యుమరేటర్లతో జడ్సీ ఉపేందర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 2211 ఎన్యుమరేటర్లు ఈ సర్వేను చేపట్టి ఇంటింటి నుంచి పలు వివరాలను సేకరిస్తారన్నారు.ఇందుకు గాను వచ్చే నెల 1-4 వ తేదీ వరకు ఎన్యుమరేటర్లకు సమగ్ర శిక్షణను అందించి ,5 వ తేదీ నుంచి ఇంటి వద్ద తాము అందించిన ఫార్మాట్ ద్వారా వివరాల నమోదు చేపట్టాలని జడ్సీ సూచించారు.ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటరు కార్డు సహా ఇతర పత్రాలను ప్రజలు సిద్ధంగా ఉంచుకోవాలని,ఎన్యుమరేటర్లకు సమాచారం మాత్రమే ఇవ్వాలని,ఎటువంటి జీరాక్సు ప్రతులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేసారు.ఒక్కో ఎన్యుమరేటరు 150 ఇండ్ల నుంచి వివరాలను సేకరించాలని,ప్రతి పది మంది ఎన్యుమరేటర్లను ఒక పర్యవేక్షుడు ఉంటారని,వారి క్షేత్రస్థాయి వివరాల సేకరణ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు.ప్రతి ఇంటిపైనా సర్వే స్టిక్కర్‌ను అతికించాలన్నారు.సర్వే పూర్తయిన అనంతరం 25 లోగా సేకరించిన వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను నిర్వహించాలన్నారు.తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేసి సమగ్రమైన వివరాలను సేకరించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ ముకుందరెడ్డి,ఇతర అధికారులు,సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం



**తొర్రూర్ అక్టోబర్ 30 (వార్తా ప్రభ)**గత మూడు రోజుల క్రితం జరిగిన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో విజయం సాధించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడు మచ్చ సురేష్ తో పాటు పాలకవర్గ సభ్యులు బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. వ్యాపారస్తుల సంక్షేమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేయాలని సూచించారు. తొర్రూరు పట్టణ కేంద్రం దినదిన అభివృద్ధి చెందుతున్న సందర్భంగా వ్యాపారవేత్తలు పట్టణ ప్రజలకు అవసరాలకు సంబంధించిన సరుకులను అందుబాటులోకి తెచ్చి, కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులను అభినందించారు.

# కేబీఎన్ హాస్టల్‌లో దీపావళి సంబరాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని కాకరపర్తి భావనా రాయణ కళాశాల కార్యదర్శి తూనికు ంట్ల శ్రీనివాసు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డ్రమెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో దీపావళి సంబరాలను బుధవారం సాయంత్రం సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన జడ కోలాటం తదితర సాంస్కృతికాంశాలు ఆకట్టుకు న్నాయి. అనంరం తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతిక సంప్రదాయాలను మర్చిపోకుండా జరుపుకోనేందుకు వీలుగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామ న్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో దీపాలను ఏర్పాటు చేసి టపాసులను పేల్చి సందడి చేశారు. కార్యక్రమంలో హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్ డాక్టర్ కే రామకృష్ణ , కన్వీనర్ వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రైస్ మిల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం



**ములుగు, అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**ములుగు జిల్లాలో రైస్ మిల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది.గురువారం ములుగు మండలం ఇంచెర్ల ఎమ్మార్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్ హాజరై ములుగు జిల్లా నూతన రైస్ మిల్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడితో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని, ప్రస్తుతం అసోసియేషన్ పరిస్థితి వెనుక బడి ఉన్నప్పటికీ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైస్ మిల్లుర్ల పరిస్థితి అయోమయ వ్యవస్థలో ఉందని ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సరైన సమయంలో ప్రభుత్వానికి నిర్ణిత లక్ష్యాల మేరకు బియ్యాన్ని చెరవేస్తున్నామని తెలిపారు. తొందర్లో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరుపుతామని తెలిపారు.అనంతరం రైస్ మిల్లర్ల నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రైస్ మిల్లర్ అధ్యక్షులుగా జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు వరంగల్ జిల్లా అధ్యక్షులు తోట సంపత్ కుమార్,హనంకొండ జిల్లా అధ్యక్షులు జగన్ రావు వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను ముమ్మరం చేయాలి..!

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదితి సింగ్
- నవంబర్ 3న ప్రారంభ సూచికగా చేలా ఊరేగింపు ఉత్సవం నిర్వహణ
- నవంబర్ 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు కన్నుల పండుగగా ఉరుసు మహోత్సవాలు






( సి.రాజా రెడ్డి)

**వైఎస్ఆర్ జిల్లా, అక్టోబర్ 30** : నవంబర్ 3వ తేదీ నుండి నవంబర్ 21వ తేదీ వరకు కన్నుల పండుగగా జరుగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను ముమ్మరం చేయాలని.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో.. అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన.. సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిలుగా జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తోపాటు... జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్వో గంగాధర్ గౌడ్, అమీన్ పీర్ దర్గా మేనేజర్ మహ్మద్ అలీఖాన్, ఆర్డీవో జాన్ ఇర్విన్, నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, సంబందిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ... ఊరుసు మహోత్సవాల్లో భాగంగా.. నవంబర్ 3వ తేదీ నిర్వహించే "చేలా" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఊరుసు ప్రారంభ సూచికగా ఈ కార్యక్రమాన్ని దర్గా నుండి నగరంలోని పలు ప్రధాన మార్గాల ద్వారా దాదాపు 500 మందితో ఊరేగింపుగా నిర్వహించి చివరగా పీఠాధిపతులు వారి గృహం వరకు వెళ్లి.. చేలా సమర్పణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు దర్గా కమిటీ సభ్యులు అందరూ ఎలాంటి కొరత లేకుండా సమన్వయ సహకారం అందివ్వాలన్నారు.ఈ ఉరుసు మహోత్సవానికి లక్షలాది మంది భక్తులు వస్తారని వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశు భ్రత ఏర్పాట్లను చూడాలన్నారు. పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, మంచినీరు వసతులకు ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 108, అంబులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం శాఖల వారీగా చేస్తున్న ఏర్పాట్లపై ఇంచార్జి కలెక్టర్ సమీక్షించారు.గతంలో కంటే ఈ ఏడాది ఉరుసు ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఇల్ల ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ అన్ని కోణాలలో భద్రత ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఉరుసు మహోత్సవాన్ని జరిపించడంలో పోలీసు శాఖ అన్ని రకాల భద్రత చర్యలను చేపట్టిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. రూట్ మ్యాపింగ్ చేసి సిబ్బందికి డ్యూటీలు కేటాయించడమైందన్నారు. దర్గా కమిటీ సహకారంతో.. దర్గాను వెళ్లే మార్గాల్లో.సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో... డిప్యూటీ డిఎం హెచ్ ఓ డా. ఉమామహేశ్వర కుమార్, ఫైర్ అధికారి ధర్మారావు, ఆర్టీసీ ఆర్ ఎం గోపాల్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, డీఐ పిఆర్వో వేణుగోపాల్ రెడ్డి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రాకేష్, తదితర శాఖల అధికారులు, దర్గా మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం- కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**: సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం 417 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకై సిద్ధంగా ఉన్నదని తెలిపారు. రైస్ మిల్లర్లు వారి మిల్లు యొక్క సామర్థ్యంను అనుసరించి వరిధాన్యం కేటాయించబడుతదని ఎలాంటి ఆలస్యం చేయకుండా మిల్లులకు వచ్చే వరిధాన్యాన్ని దింపుకోవాలని సూచించారు .అదేవిధంగా ఎవరైతే ప్రభుత్వ గడువు తేదీ లోపల సీఎంఆర్ డెలివరీ పూర్తి చేస్తారో వారికి ప్రభుత్వం దొడ్డుబియ్యం క్వింటాలకు 30 రూపాయలు అదనం సన్నబియ్యంకు 40 రూపాయలు క్వింటాలుకు అదనంగా మిల్లింగ్ చార్జీలు ఇవ్వబడుతున్నాయని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ మరియు సెక్యూరిటీ డిపాజిట్ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మిల్లర్లు సహకరించగలరని లీడ్ బ్యాంకు డిస్టిక్ మేనేజర్ హరిబాబు ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జీ.తనూజ, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ బి. ప్రవీన్ మరియు మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు

# అమ్మ ఉంటే కళకళ



అమ్మ ఉన్న చోటే
తలపించును స్వర్గము
అమ్మ మాట మధురము
పూలబాట సమానము
ఇంటిల్లిపాదికదే
కదా రక్షణ కవచము
తల్లి లేని ఇంటిలో
ఎటుచూసినా శూన్యము
ఆకురాలే కాలము
కానరాదు వసంతము

అమ్మ లేకపోతే
అవని అంధ కారము
వెలవెల పోవు కదా!
తిలకింపగ సదనము
ప్రేమకు ప్రతిరూపము
అసమానము త్యాగము

అమ్మ ఉంటే కళకళ
పరిసరాలే కిలకిల
సదనమంతా గలగల
లేక మనసులు విలవిల

-గద్వాల సోమన్న,
9966414580

# జాబ్ మేళా కు విశేష స్పందన

● గ్రామీణ యువతకు జాబ్ మేళాలు వరం

● నిత్యం జాబ్ మేళాలు జరగాలి ● ప్రిన్సిపాల్ సుశీలరావు





**తిరువూరు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సుశీలరావు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో మేలు చేస్తాయని ఆయన తెలిపారు. తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు జాబ్ మేళా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పనా శాఖ, డీఆర్డీఏ, సీడ్యాప్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పనాధికారి డి విక్టర్ బాబు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సుశీలరావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుశీలారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. బుధవారం నాడు జరిగిన జాబ్ మేళాలో జీనియస్ కన్సల్టెంట్ లిమిటెడ్,డిమార్ట్ లాంటి ప్రముఖ కంపెనీలు హాజరయ్యి ఇంటర్వ్యూలు నిర్వహించాయని తెలిపారు. ఇంటర్వ్యూలకు వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు లభించాయని ప్రిన్సిపాల్ వివరించారు. ఇలాంటి జాబ్ మేళాలు రెగ్యులర్గా జరగాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతరం అవకాశాలు లేక ఎలా ముందుకెళ్లలో తెలియక సతమతమవుతున్న పరిస్థితుల్లో నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పనా శాఖ సీడ్ యాప్ వంటి సంస్థలు ముందుకు వచ్చి జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. జీనియస్ కన్సల్టెంట్ లిమిటెడ్, డిమార్ట్ వంటి సంస్థలు నిర్వహించిన జాబ్ మేళాలో 67 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా వారిలో 19 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వివరించారు.

## రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం లో విద్యార్థులకు "కృత్రిమ మేధస్సు" పై అవగాహన



**నూజివీడు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం లో విద్యార్థులకు "కృత్రిమ మేధస్సు" పై అవగాహన కల్పించేందుకు IISc Bengaluru కి చెందిన ప్రముఖ ప్రొఫెసర్ విరాజ్ కుమార్, Training and Placements cell RGUKT SKLM ఆధ్వర్యంలో 29.10.2024 ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకు ఒక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జనరేటివ్ ఎ.ఐ యొక్క విశిష్టత మరియు దాని ప్రయోజనాలు గురించి వివరించారు. అలాగే, Chat GPT ని సులభతరంగా ఉపయోగించే విధానం గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఈ సదస్సు నిర్వాహణ పై డైరెక్టర్ K.V.G.D బాలాజీ, సెంట్రల్ డీన్ శ్రావణి, AO మునిరామ కృష్ణ, డీన్ మోహన కృష్ణ చౌదరి, అసోసియేట్ డీన్ చిన్నారావు, డిప్యూటీ AO S. సతీష్, TNPC ఇన్‌చార్జ్ CH. సతీష్ కుమార్ మరియు RGUKT NUZVID REGISTRER ప్రొఫెసర్ అమరేంద్ర , సివిల్ ప్రొఫెసర్ గోపాల్ రావు, ఫైనాన్స్ ఆఫీసర్ నాగార్జున దేవి తదితర విభాగం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు



**విస్సన్నపేట,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయిన కుట్టదు అన్న నగ్నసత్యం శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ నిర్మాణంలో కూడా నిజమైందని సర్వత్రా అనుకుంటున్నారు. వివరాలులోకి వెళితే కాకతీయ రాజుల కాలంలో ఏలూరు మోతే సంస్థానాధిసులు నిర్వహణలో శివలింగ ప్రతిష్టాపన కొరకు ఆ కైలాస పార్వతీ పరమేశ్వరుల ఆదేశాలతోనే వందలాది మంది ఆజానబాహులైన యువకులు నియమనిష్టలతో కాశీ నుండి శివలింగ ప్రతిమను కావిడి జోలెలో పెట్టుకుని నేలపై నిలపకుండా మోసుకు వచ్చి వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో వేలాదిమంది భక్తుల సహాయ సహకారాలతో సాటి రాజ్యాల రాజులు పలు ప్రాంతాల సంస్థానాదీసులు సమక్షంలో నభూతో నభవిష్యతి అన్న సందర్భంగా నైనానందకారంగా కన్నుల పండుగగా చూసిన వారికి చూడముచ్చటగా శ్రీ గంగా పార్వతీ సమేత స్వామి వారి శివలింగ ప్రతిమ ప్రతిష్టాపన జరిగిందని ప్రత్యక్షంగా ఆ దేవాది దేవుడైన భూత నాథుడు అయిన ఈశ్వరుడు దగ్గర ఉండి ఆలయ నిర్మాణానికి మోతే సంస్థనాదిసులకు సంకల్ప సిద్ధిని కల్పించినట్లుగా కథలు కథలుగా చెప్పుకోవడం జరుగుతుంది. నూజివీడు మేక ధర్మ అప్పారావు కుటుంబీకులు అశ్వ గజ తురంగ దళాలుతో కొండ పర్వ గ్రామ తటాకమునకు వచ్చేవారని సూర్యోదయం వేళలలో అక్కడ ఉన్న కలువ పువ్వులను ఏనుగులు తీసుకొని వచ్చి శివలింగంపై ఉంచి వారితోపాటు పూజలు చేసేవని చెప్పుకుంటున్నారు.ఆనాడు విస్సన్నపేట ప్రాంతమంతా రహదారులు లేని భయంకరమైన పులులు సింహాలు వంటి వన్యమృగాలు సంచరించే చిట్టఅటవీ ప్రాంతంగా ఉండేదని తెలుస్తోంది. తూర్పుముఖ శివలింగం కలిగిన ఈ ఆలయం వంటివి దేశంలో అరుదుగా కొన్ని మాత్రమే ఉంటాయని వాహన సదుపాయాలు లేని సమయంలో ఎడ్ల బండి సవారీలు కట్టుకొని అప్పటిలో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చి రోజుల తరబడి వేలాది కుటుంబాలు పగలు పూజలు నిర్వహిస్తూ రాత్రిపూట జాగారం చేస్తూ కార్తీక మాసం నియమ నిష్టలతో నిర్వహించడమే కాకుండా కార్తీక దీపోత్సవం ఘనంగా ఒక తిరుణాల వలె జరిగేదని వేలాది మంది భక్తులు పోటెత్తేవారని ప్రస్తుతం స్థానిక బస్టాండ్ ప్రాంతం ఆనాడు వీరన్న( వీరేశలింగం) చెరువుగా పిలిచేవారని ఆ చెరువు నీటితోనే ఆలయ పూజారులు స్వామివారికి నియమనిష్టలతో జలమును తీసుకెళ్లి పూజా పునస్కారాలు చేసేవారని తెలుస్తోంది . సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ధూప దీప పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకోవటం జరుగుతూ ఉండేదని అందరూ అనుకుంటున్నారు.

# ఏకత్వ పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు





**వీరులపాడు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** ఘనంగా దీపావళి సంబరాలు.. అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించిన విద్యార్థిని విద్యార్థులు. వీరులపాడు మండలం, పొన్నవరం గ్రామంలోని "ఏకత్వ పబ్లిక్ స్కూల్"లో ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడప నాగ సూర్యవతి బుధవారం తెలిపారు. పురాణ కథనం ప్రకారం.. భూదేవి, వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు.. శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వరగర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేసె విధానాన్ని పాఠశాల ఉపాధ్యాయులు తోలుబొమ్మల ఆటలతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... దీపావళి పండుగ పర్వదినాన్ని పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు. టపాసులు కాల్చే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు కాటన్ దుస్తులు ధరించడం, పాదరక్షణలు, టపాసులు కాల్చే చోట ఒక బకెట్ తో నీరు, ఒక బకెట్ తో ఇసక వంటి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య సాంబశివన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ రమణ యశస్వి బాధ్యతల స్వీకరణ

●పాత్రికేయులకు, కుటుంబ సభ్యులకు తక్షణ వైద్యసేవలందించాలి ● నిమ్మరాజు వినతి



**గుంటూరు, అక్టోబరు 30 (వార్తాప్రభ) :** సుమారు వందేళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగిన గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ గా రచయిత, బహుగ్రంథకర్త డాక్టర్ రమణ యశస్వి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు, ఏపియుడబ్ల్యూజె ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, ఎస్.రవికుమార్, అక్రిడిటేషన్ కమిటీ మాజీ సభ్యులు భట్రాజు శాయి బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. చాలీచాలని జీతాలతో కూడా రాత్రీపగలూ తేడాలేకుండా నిరంతరం జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు తక్షణం ఉన్నత వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు గుంటూరు ఆసుపత్రి అభివృద్ధికి పలు చర్యలు చేపట్టారన్నారు. నాదెండ్ల మండలం గణపవరంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ప్రొఫెసర్ రమణ అక్కడే ఇంటర్మీడియట్ వరకు చదివారు. ఆంధ్ర వైద్య కళాశాలలో మెడిసిన్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఆర్థోపెడిక్స్ లో ఎం.ఎస్ పూర్తిచేశారు. తిరుపతి బర్డ్ ఆసుపత్రి, నిజాంపట్నం పి.హెచ్.సీలో పనిచేసి, గుంటూరు వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరారు. 'వాక్ ఫౌండేషన్' సంస్థను స్థాపించి గత 18 ఏళ్ళలో దివ్యాంగులకు 8వేల వీల్ చైర్లు, కృత్రిమ కాళ్లు, చేతులు అందజేశారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలు రంగాల ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# వీరవల్లి లో కామధేను -2 ఫ్యాక్టరీ కృష్ణా మిల్క్ యూనియన్ రైతులను ఆదుకుంది: ఛైర్మన్ చలసాని



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పాల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఉద్యోగుల సమష్టి కృషి వలనే విజయడైరి అభివృద్ధి సాధ్యమైందని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు.వ్యవస్థ బాగుంటేనే మనమందరం బాగుంటామని అన్నారు. అహర్నిశలు శ్రమించే రైతు నష్టపోకుండా మనం కాపాడుకోవాలి అన్నారు. సామాజంలో మార్పు రావాలి మనందరం కలిసి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాల రైతును మనం కాపాడుకోవాలనీ, అప్పుడే సంస్థ మనుగడకు డోకా ఉండదన్నారు.. హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వేతన కార్యదర్శులకు బుధవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ దేశంలోనే రైతులకు అధిక ధర ఇస్తున్న ఘనత విజయడైరీకి దక్కుతుందన్నారు.. ముందుచూపుతో వీరవల్లితో నిర్మించిన కొత్త ఫ్యాక్టరీ వలన మొన్నటి వరదల వల్ల విజయ వాడ లో పాల ఫ్యాక్టరీ మునిగిపోయినా రైతులకు, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చేయగలిగామని చెప్పారు. కార్యదర్శులు మరింత అంకిత భావం తో పని చేయాలన్నారు..170 మంది కార్యదర్శులకు 19.19 లక్షల రూపాయల బోనస్ ఛైర్మన్ చలసాని చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ను పలువురు వేతన కార్యదర్శులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోర్డు డైరెక్టర్ శనగల వెంకట శివ జ్యోతి , ట్రస్ట్ డైరెక్టర్ పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్ , వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ లింగం ప్రసాద్ , హనుమాన్ జంక్షన్ పాలశీతల కేంద్రం మేనేజర్ మాగంటి హరిబాబు, సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ సిద్ధార్థ విద్యాలయలో దీపావళి సంబరాలు





**హనుమాన్ జంక్షన్, అక్టోబరు 30 (వార్తాప్రభ) :** సిద్ధార్థ విద్యాలయలో బుధవారం సాయంత్రము దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు రకరకాల రంగవల్లులతో స్కూల్ ప్రాంగణం తీర్చిదిద్దారు మరియు ధీపాలతో శోభయమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. వీరమాచనేని ధనలక్ష్మి ఉప్పులూరి శ్రీదేవి పాల్గొని దీపాలు వెలిగించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సంధర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి బాణసంచా కాల్చేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రతలు సూచించారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క ఆనందం వ్యక్తపరిచారు దీపావళి వేడుకలు ఘనంగా ముగించారు.

# యోగాసన పోటీల్లో నూజివీడు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు





**నూజివీడు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** అన్నమయ్య జిల్లా రాయచోటి నందు ఈ నెల 29 & 30 వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన 68వ రాష్ట్ర స్థాయి అండర్- 19 బాల బాలికల యోగాసన పోటీలలో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహించిన 12 మంది నూజివీడు ట్రిపుల్ ఐటి కి చెందినవారే కావడం విశేషం. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో కృష్ణా జిల్లా జట్టు అద్భుత ప్రతిభ ప్రదర్శించి ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ సాధించింది. సాధించిన పతకాల వివరాలు: 1. ఐదుగుర బాలుర జట్టు : గోల్డ్ 2. ?ఐదుగుర బాలికల జట్టు : గోల్డ్ 3. ?బాలుర అథ్లెటిక్ వ్యక్తిగత విభాగం : గోల్డ్, సిల్వర్, బ్రాంజ్, 5 వ స్థానం & stand bye. 4. ?బాలికల అథ్లెటిక్ వ్యక్తిగత విభాగం: సిల్వర్, బ్రాంజ్ & 4వ స్థానం తో పాటు స్టాండ్ బై. 5. ?బాలుర ఆర్టిస్టిక్ విభాగం: గోల్డ్ మెడల్. 6. ?బాలికల ఆర్టిస్టిక్ విభాగం: గోల్డ్ మెడల్. 7. ?బాలుర రిథమిక్ విభాగం: గోల్డ్ మెడల్. 8. ?బాలికల రిథమిక్ విభాగం: గోల్డ్ మెడల్. త్వరలో మహారాష్ట్రలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ స్థాయి యోగాసన పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే 14 స్థానాలకు గాను నూజివీడు ట్రిపుల్ ఐటి యోగశాల విద్యార్థులే 11 స్థానాలకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

**నేషనల్స్ కి ఎంపికైన విద్యార్థులు మరియు విభాగం:**

**బాలురు :** 1. పి. షణ్ముఖ వికాస్ : టీమ్ ఈవెంట్ & ఆర్టిస్టిక్ విభాగాలకు. 2. Ch. దీపక్ నాయుడు : టీమ్ ఈవెంట్ & రిథమిక్ విభాగాలకు. 3. ?బి.ఆర్.డి.యన్. శివ కుమార్ : టీమ్ ఈవెంట్ 4. ?జ్ఞానేశ్వర్ రెడ్డి : టీమ్ ఈవెంట్ 5. ?జే. విష్ణువర్ధన్: టీమ్ ఈవెంట్ (స్టాండ్ బై). **బాలికలు :** 1. జి. స్వర్ణలత : రిథమిక్ విభాగంలో. 2. కే. హారిత : ఆర్టిస్టిక్ విభాగం. 3. పి. హారిక లక్ష్మి : టీమ్ ఈవెంట్. 4. యం. వి. ఐశ్వర్య : టీమ్ ఈవెంట్.5. ఎ. లక్ష్మి ప్రవీణ : టీమ్ ఈవెంట్ . 6. ?పి. క్రాంతి దీపిక : టీమ్ ఈవెంట్ (స్టాండ్ బై). విజేతలను ఉమ్మడి కృష్ణా జిల్లా SGF సెక్రటరీ శ్రీమతి రవికాంత, నూజివీడు ట్రిపుల్ ఐటీ సంచాలకులు ఆచార్య అమరేంద్ర, పరిపాలనాధికారి లక్ష్మణ్, PUC కోఆర్డినేటర్ దుర్గా బాబు తదితరులు ఘనంగా అభినందించారు. యోగా శిక్షకుడు అక్కినేని సత్య శ్రీధర్ ను అభినందించారు. అనేక రికార్డులు సొంతం చేసుకున్న నూజివీడు ట్రిపుల్ ఐటీ యోగశాల ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో 299 పతకాలు సాధించి ఉండగా ఈ పోటీలలో సాధించిన 19 పతకాలతో 300 పతకాలను దాటి 318 పతకాల రికార్డు సాధించడం విద్యా సంస్థకెంతో గర్వకారణం అని శ్రీధర్ తెలిపారు. విద్యార్థులకి కావలసిని అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆచార్య అమరేంద్ర విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు బొమ్మిశెట్టి ప్రభు



**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** గన్నవరం బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లోబుధవారం జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా సీనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక పోటీలలో పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి ప్రభు విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు వచ్చేనెల నవంబర్ 8 నుంచి 10 వరకు కర్నూలు జిల్లా నంద్యా లలో జరిగే రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రభు పాల్గొననున్నాడు. ప్రభు ఎంపిక అవడం పట్ల గ్రామస్తులు రాజకీయ నాయకులు ప్రముఖులు క్రీడా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సెంట్రల్ ఎమ్మెల్యే పరామర్శ..



**విజయవాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ విజయవాడ సెంట్రల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కే .ఎస్. టి. కుమార్ కు మాతృ వియోగం కలిగింది. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ లీలా కృష్ణ యాదవ్,కే వేణు ,మీసాల కుమార్,మనోజ్ కుమార్.. తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలూరు లో టిడిపి సభ్యత్వం నమోదు



**కంకిపాడు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ ఆదేశాలతో ఉప్పులూరు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం టిడిపి సభ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి శివయ్య మాట్లాడుతూ గ్రామంలో సుమారు ఇప్పటివరకు 200 మంది కి సభ్యత నమోదు నిర్వహించామని, ముమ్మరంగా సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు వి రాధాకృష్ణ, టిడిపి నాయకులు సతీష్, కే రాజేష్, ఎల్ చంద్రారావు, పామర్తి వీరాస్వామి, ఇజ్రాయిల్, ప్రసాద్, మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో రాణించటం అభినందనీయం

● స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** విద్యార్థులు చదువు తోపాటు ఆటలలో రాణించటం అభినందనీ యమని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నెట్ బాల్ ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి జట్టుకు విజయవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పటమట నందు బుధవారం సెలెక్షన్స్ నిర్వహించడం జరిగినది. సెలెక్షన్స్ నందు 14సం॥ఎలు బాలురు మరియు బాలికలు 17సం॥ఎలో బాల బాలికలకు ఎంపిక కాబడిన బాపులపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించారు. కొండా తిరుమలగోపిచందు, ఎస్. కె..ఖాదర్ వాలి, పొలిమేట్ల వాసవిశిరీష, మల్లాల జ్యోతిక, వలివెలమారుతీమహేష్, పల్లపుసన్నీ, గద్దలబ్యూలా లు నవంబర్ లో విశాఖపట్నం లో జరిగే రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ కు కృష్ణా జిల్లా జట్టు తరపున ప్రతినిధ్యం వహిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ వీ నాగేశ్వర రావు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన పి డి వెంకటే శ్వరావు ను, సుభాష్ చంద్రబోస్, సత్యప్రసాద్ లు అభినందించారు.

# ఎమ్మెల్సీగా రాజశేఖరంను గెలిపించేందుకు కృషి చేయాలి: ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం బలపరచిన ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కూటమి పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి ప్రభుత్వం బలపరచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అధ్యక్షతన బుధవారం కాకినాడ రూరల్ కృషి భవన్ లో ఏర్పాటు చేసిన కూటమి నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఎన్ డిఏ బలపరిచిన పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తన ఓటును నమోదు చేసుకోవాలని,దీనికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఓటు నమోదు చేయించేందుకు నడుంబిగించాలని అన్నారు.అదేవిధంగా తమ అమూల్యమైన ఓటును పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు కూడా మరల ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ కూటమి పాలనలోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందనీ,నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తన వాణి శాసన మండలిలో వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు.ఓటరు నమోదుకు సంబంధించి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమలో కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ, కో,కో -ఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ . చప్పిడి వెంకటేశ్వరరావు,పెంకే శ్రీనివాస బాబా, మట్ట ప్రకాష్ గౌడ్, బొల్ల వెంకట కృష్ణ మోహన్,జనసేన పార్టీ నాయకులు కరెడ్ల గోవిందు,మెండు గోవిందు ,కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 68వ ఎస్.జి.ఎఫ్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 అర్హత సాధించిన డా. కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు..




**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** అక్టోబర్ 24వ తేదీన విజయవాడ లోని పడమట గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ నందు 68వ ఎస్ జి ఎఫ్ కరాటే సెలక్షన్స్ – 2024 జరిగాయి.. అందులో గుడివాడకు చెందిన డా. కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ పి. లక్ష్మీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. 14 సంవత్సరముల లోపు బాలుర వ్యక్తిగత కటా విభాగంలో బి జశ్వంత్, 17 సంవత్సరముల లోపు బాలుర వ్యక్తిగత కటా విభాగంలో టి హేమంత్ లు ప్రథమ స్థానం సాధించారు. మరియు ఆర్. త్రిదార్థ్, పి. కేశవ కౌశిక్ వర్మలు ద్వితీయ స్థానం సాధించి స్టాండ్ బాయ్స్ గా నిలిచారు. ఎంపికైన విద్యార్థులను మరియు కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా యర్రపోతు, వాసుపల్లి, మామిడాల లు ఎంపిక..





**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** విజయవాడ డివిజన్ స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ నెంబర్స్ గా (సలహాదారులు) యెర్రపోతు అర్జున్, వాసుపల్లి రాంప్రసాద్, మామిడాల వెంకటరమణ కుమార్ తదితరులను భారత రైల్వే శాఖ నియమించడం జరిగింది. ఈ నియామకం ధ్రువీకరిస్తూ జారీ చేయబడిన గుర్తింపు కార్డులను బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ మేనేజర్ దేవరకొండ రమేష్ చేతుల మీదుగా అర్జున్, రాంప్రసాద్ మరియు రమణ కుమారులు అందుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ మరియు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవీల ఆధ్వర్యంలో భారత రైల్వే శాఖ గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ ముందడుగు వేస్తుందన్నారు. అలాగే గుడివాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి సాంక్షన్ అయినా నిధులు సక్రమంగా వినియోగింపబడటానికి తమ వంతు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత నుంచి దేశంలో పలు ఎక్స్ప్రెస్ రైల్వే లను వందేమాతరం ట్రైన్స్ ప్రవేశ పెట్టడం జరిగిందని.. సకాలంలో రైళ్లు ప్రయాణికులను సకాలంలో గమ్యస్థానం చేరవేసే విధంగా రైల్వే శాఖ అశ్విని వైష్ణవి ఆధ్వర్యంలో పనిచేస్తుందని వాటిలో శుభ్రతకు పెద్దపీట వేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు నియామకపుకార్డుల్ని అందజేసిన గుడివాడ రైల్వే స్టేషన్ (SmR) దేవరకొండ రమేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజబాబు గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మానవులందరికీ భగవద్గీత పుస్తకావిష్కరణ..



**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మానవులందరికీ భగవద్గీత అనే అంశం గల "పుస్తకావిష్కరణ' కార్యక్రమం నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దేశం శ్రీకృష్ణుని ద్వారా ఉద్భవించిన 701 శ్లోకాలు భగవద్గీత వీటి ప్రాధాన్యత నేటి విద్యార్థులకు తెలియజేయాలని సదుద్దేశంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఈ పుస్తకాలను ముద్రించడం జరిగింది. అందులో భాగంగా గుడివాడకు సుమారు 3000 పుస్తకాలు వచ్చియున్నది. కావున ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీ పాఠశాల విద్యార్థులకు ఈ పుస్తకాలను అందించాలని తితిదే కోరుచున్నది. కావున తితిదే గుడివాడ విశిష్ట ధర్మాచార్య కావూరి శ్రీధర్, చరవాణి 7780680169, 9848868782 నెంబర్ ద్వారా సంప్రదించి ఎన్ని పుస్తకాలు కావలెను తెలుపగలరు. నేటి బాలలే రేపటి పౌరులు అయిన విద్యార్థులకు అందించగలరని ప్రార్థిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విశిష్ట ధర్మాచార్య కావూరి శ్రీధర్, ఆలయ ప్రధాన ఉపాధ్యక్షులు శేగు వెంకట రామారావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ వేదాంతం విజయ సారథి ఆచార్యులు, ధర్మచారిణి భవాని శ్రీవారి సేవకులు అంజమ్మ మరియు భక్త బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన కొండపల్లి జెడ్పి బాలికలు



**ఇబ్రహీంపట్నం (కొండపల్లి),అక్టోబరు 30 (వార్తాప్రభ) :** ఎస్ జి ఎఫ్ విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ ఆటలు పోటీలలో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. పద్మలత బుధవారం తెలిపారు. అండర్ 17 విభాగంలో ఎల్.కీర్తన అనంతపురం జిల్లా హిందూపూర్ లో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. 14 సంవత్సరాల విభాగంలో సి హెచ్.సుప్రియ,జె.హేమా దేవి లు ఎంపికయ్యారన్నారు. వీరికి స్టాండ్ బై గా నాగదీపిక విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగే రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారనీ, అలాగే అథ్లెటిక్స్ విభాగంలో కె.వి.జాహ్నవి డిస్కస్ త్రో లో బి.జాహ్నవి, హేమర్ త్రో హై జంప్ విభాగంలో ఎన్.కీర్తి, జగ్గయ్యపేట లో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో అథ్లెటిక్స్ విభాగంలో ఎంపికైన వారిని పాఠశాల హెచ్ఎం బి పద్మలత తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు శశిరేఖ, ఎస్.రత్నం షేక్.రిజ్వానా లను హెచ్ఎం, పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ అభినందనలు తెలియజేశారు.

# దీపావళిని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి...

- జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి..



**ఏలూరు, అక్టోబరు 30 (వార్తాప్రభ) :** జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో మంచిని తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. దీపావళి పండుగ అంటే దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. బాణాసంచా విషయంలో పిల్లలపట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ తమ రంగాల్లో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని రాష్ట్రమంత్రి పార్ధసారధి ఆకాంక్షించారు.

# కొనకళ్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం




**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామానికి చెందిన కోట జయపాల్ చౌదరి వైద్య సేవలు నిమిత్తం ఏరియా ఆసుపత్రిలో చేరారు. ఈ క్రమంలో శాస్త్ర చికిత్స అవసరం నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరమైంది. కుటుంబ సభ్యులు ఫ్యామిలీ బ్లడ్ డోనర్, రక్తదాన ప్రోత్సాహకులు కొనకళ్ల ట్రస్ట్ చైర్మన్ కొనకల్ల సీతయ్య ను సంప్రదించారు. సీతయ్య సూచనల మేరకు కొనకళ్ల ట్రస్ట్ సభ్యురాలు అల్లు కళ్యాణ్ జయపాల్ చౌదరి కి ఎ పాజిటివ్ రక్తాన్ని అందజేశారు. రక్తదాత కళ్యాణి ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య మాట్లాడుతూ రక్తదానం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని.. వైద్యుల సలహాతో ఎన్నిసార్లు అయినా రక్త దానం చేయవచ్చున్నారు. కొనకల్లా ట్రస్ట్ ఆపదలో అవసరమైన వారికి రక్తదానం చేసేందుకు అన్నివేళలా సంసిద్ధంగా ఉందన్నారు.

# పెండింగ్లో ఉన్న విద్యాదీవెన వసతిదీవెన రూ. 3,480కోట్లు విడుదల చేయాలి..

- డిగ్రీలో హానర్స్ విధానాన్ని రద్దు చేయాలి..
- ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా గుడివాడ కమిటీ డిమాండ్..



**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెండింగ్లో ఉన్న విద్యాదీవెన వసతి దీవెన తక్షణమే విడుదల చేయాలని, డిగ్రీలో స్పెషల్ ఫీజులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా గుడివాడ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గుడివాడలో ఉన్న కేటీఆర్ ఏఎన్నార్ రిషి ఒకేషనల్ బిఎస్ఎన్ఎల్ గుడివాడ ఒకేషనల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు విద్యార్థినీలు ఆధ్వర్యంలో గుడివాడలో ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అలాగే ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు గత ప్రభుత్వం పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన లను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాదీవెన వసతి దీవెన లను ప్రియంబర్స్మెంట్ గా కన్వర్ట్ చేసి విద్యార్థులు ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాన్ని మర్చిపోయి తిరుపతి లడ్డు ఇసుక మద్యంపై దృష్టి సారించింది అన్నారు. విద్యారంగం పైన గాని విద్యార్థుల అభివృద్ధిపై ఏమాత్రమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెనలను విడుదల చేయాలని విద్యార్థులకు భారం అవుతున్న స్పెషల్ ఫీజులను తక్షణమే రద్దు చేయాలని, రియల్ సిమెంట్ పడితేనే విద్యార్థులు ఫీజులు కడతారని అప్పటివరకు కళాశాల యాజమాన్యాలు ఎటువంటి ఒత్తిడి చేయకూడదని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరగకపోతే జిల్లాలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ను కేంద్రీకరించే రిలే నిరాహార దీక్షలకు భవిష్యత్తులో పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సలీమ్ గుడివాడ అధ్యక్షులు నరేంద్ర నాయకులు సాయిరామ్ పవన్ కిషోర్ విద్యార్థులు భారతి హరిక పావని దుర్గ ఇద్యా నాయకురాలు రజినీ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి బాణాసంచా స్టాల్స్ ను పరిశీలించిన ఎసిపి రవికిరణ్



**కంచికచర్ల,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** కంచికచర్ల పట్టణం లో ఏర్పాటు చేసిన దీపావళి బాణాసంచా దుకాణాలను ఎసిపి రవికిరణ్ బుధవారం నాడు పరిశీలించారు. షాపు నిర్వహకులతో మాట్లాడుతూ.. షాపు నిర్వహకులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, షాపులు వద్ద అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిభందనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు దీపావళి స్టాల్స్ యజమానులు ప్రమాదాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి షాపు వద్ద ఫైర్ మిషన్, వాటరుతో నింపిన డ్రామ్ములు ,ఇసుక తప్పని సరిగా ఉండాలని, ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అమ్మకాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బోనగిరి రాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి.. మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిలో భాగస్వామ్యమవుతాం

- ఎఫిసెన్స్ సిస్టమ్స్ గ్రూప్ చైర్మన్ మరియు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- అమెరికా పర్యటనలో ఉన్న లోకేష్ తో.. లాస్ వేగాస్ నగరంలో భేటీ అయిన..ఎఫిసెన్స్ చైర్మన్ రాము, మరియు ప్రతినిధులు..
- ఏపీలో ఐటి.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అభివృద్ధి అంశాలపై.. మంత్రి లోకేష్ తో చర్చించిన ఎఫిసెన్స్ గ్రూప్ ప్రతినిధులు..



**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు.. మరియు ఐటి ఇతర రంగాల అభివృద్ధికై.. అమెరికా పర్యటనలో ఉన్న మానవ వనరులు అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్, మరియు కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి లోకేష్ తో.. ఎఫిసెన్స్ సిస్టమ్స్ గ్రూప్ చైర్మన్ మరియు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం భేటీ అయ్యారు. లాస్ వెగాస్ నగరంలో జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్ తో.. వెనిగండ్ల రాము పలు అంశాలపై మాట్లాడారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు ఇతర రంగాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని ఎఫిసెన్స్ చైర్మన్ రాము.. మంత్రి లోకేష్ తో అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్కిల్ డెవలప్మెంట్ మరియు.. ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎఫిసెన్స్ సిస్టమ్స్ గ్రూప్ సంస్థ.. కూటమి ప్రభుత్వంతో అన్ని విధాలుగా భాగస్వామ్యమవుతూ పనిచేస్తుందని.. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మరియు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటుగా ఐటి మరియు స్కిల్ డెవలప్మెంట్ విభాగాలు కూడా సర్వ నాశనం అయ్యాయని రాము ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు.. వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే రాము కొనియాడారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు తనలాంటి ఎందరో ఉత్సాహంగా ఉన్నారని ఈ సందర్భంగా రాము అన్నారు. మంత్రి లోకేష్ తో జరిగిన భేటీలో.. ఎఫిసెన్స్ సిస్టమ్స్ సీఈఓ సంజీవ్, సి.ఓ.ఓ అడుసుమిల్లి రామారావు పాల్గొన్నారు.

# క్రాకర్స్ దుకాణాల వద్ద సేఫ్టీ మెజర్మెంట్స్ తప్పనిసరి-టాస్క్ ఫోర్స్ సిఐ మూర్తి

- జి.కొండూరులో క్రాకర్స్ దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ సిఐ ఎస్.వి. వి.ఎస్.మూర్తి
- లైసెన్స్ లేకపోవడంతో ఒక దుకాణాన్ని మూయించిన పోలీసులు







**జి.కొండూరు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** లైసెన్స్ పొందిన క్రాకర్స్ దుకాణాల వద్ద తప్పనిసరిగా సేఫ్టీ మెజర్మెంట్స్ ఏర్పాటు చేయాలని విజయవాడ టాస్క్ ఫోర్స్ సిఐ ఎస్.వి. వి.ఎస్.మూర్తి దుకాణాదారులకు సూచించారు. మండల కేంద్రమైన జి. కొండూరు గ్రామంలో కృష్ణా జలాల సంపు సమీపంలోని బహిరంగ ప్రదేశం లో ఏర్పాటు చేసిన నాలుగు క్రాకర్స్ దుకాణాలను స్థానిక పోలీసులతో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. నాలుగు క్రాకర్స్ దుకాణాలలో రహదా రికి ఒక వైపు ఉన్న మూడు దుకాణాదా రులు మాత్రమే లైసెన్స్ కలిగి ఉన్నారని, రహదారికి మరోవైపు ఉన్న షాపు కు లైసెన్స్ లేకపోవడంతో సిఐ మూర్తి స్థానిక ఎస్ఐ సతీష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నిబంధనలకు లోబడి లైసెన్స్ పొందిన క్రాకర్స్ దుకాణా దారులు షాపుల వద్ద పూర్తి స్థాయిలో సేఫ్టీ థింగ్స్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. దీంతో ఎస్ఐ సిబ్బందిని పంపించి లైసెన్స్ లేని షాపు ను మూయించారు. మూడు క్రాకర్స్ షాపుల వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకో కుండా ఎస్ఐ పర్యవేక్షణలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. టాస్క్ ఫోర్స్ సిఐ వెంట స్పెషల్ బ్రాంచ్ విజయ్, సిబ్బంది ఉన్నారు.

# గుంటూరు జిల్లా డిఆర్ఓ గా గిద్దలూరు ప్రాంత వాసి షేక్ ఖాజావలి



**గిద్దలూరు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా నూతన డీఆర్ఓ గా షేక్ ఖాజావలి నర్సాపురం ని నియమిస్తూ తాజాగా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే షేక్ ఖజావలి నర్సాపురం స్వంత గ్రామం గిద్దలూరు నియోజకవర్గం, గిద్దలూరు మండలంలోని సూరేపల్లి గ్రామం.


**IN THE COURT OF VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
I.A. No. 386/2024
In
O.S. No. 298/2022
Between :-
Kasula Chenchu Sudharani ... Petitioner/Plaintiff
Vs
A. Rajasekhar Reddy & 5 Others ... Respondents
To,
**Respondent No. 1** : A. Rajasekhar Reddy, R/o. H.No. 17-27, Addugala Street, Kodumur-518464, Kurnool District.
**Respondent No. 4** : Madhirala Ramana Reddy, S/o. M. Polireddy, R/o. Y.S.R. Colony, Jakkampudi, Vijayawada Rural, NTR District.
పై నెంబరు దావాను రెస్టోర్ చేయమని సదరు పిటిషన్ I.A. No. 386/2024 In O.S. No. 298/2022 దాఖలు చేయగా, 1 మరియు 4 రెస్పాండెంట్లుకు నోటీసు నిమిత్తం ది. 08-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. కనుక, 1 మరియు 4 రెస్పాండెంట్లున్నూ పై నెంబరు కోర్టులో ది. 08-11-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానించెదరు.
**వాయిదా తేది : 08-11-2024**
(By Court Order)
PILLA RAVI
Advocate for Petitioner/Plaintiff
Vijayawada, Cell No. : 9848110109.
30-10-2024



**IN THE COURT OF VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
I.A. No. 384/2024
In
O.S. No. 295/2022
Between :-
Kasula Satyavathi ... Petitioner/Plaintiff
Vs
A. Rajasekhar Reddy & 5 Others ... Respondents
To,
**Respondent No. 1** : A. Rajasekhar Reddy, R/o. H.No. 17-27, Addugala Street, Kodumur-518464, Kurnool District.
**Respondent No. 4** : Madhirala Ramana Reddy, S/o. M. Polireddy, R/o. Y.S.R. Colony, Jakkampudi, Vijayawada Rural, NTR District.
పై నెంబరు దావాను రెస్టోర్ చేయమని సదరు పిటిషన్ I.A. No. 384/2024 In O.S. No. 295/2022 దాఖలు చేయగా, 1 మరియు 4 రెస్పాండెంట్లుకు నోటీసు నిమిత్తం ది. 08-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. కనుక, 1 మరియు 4 రెస్పాండెంట్లున్నూ పై నెంబరు కోర్టులో ది. 08-11-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానించెదరు.
**వాయిదా తేది : 08-11-2024**
(By Court Order)
PILLA RAVI
Advocate for Petitioner/Plaintiff
Vijayawada, Cell No. : 9848110109.
30-10-2024



**IN THE COURT OF VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
I.A. No. 385/2024
In
O.S. No. 297/2022
Between :-
Kasula Seshakumari ... Petitioner/Plaintiff
Vs
A. Rajasekhar Reddy & 5 Others ... Respondents
To,
**Respondent No. 1** : A. Rajasekhar Reddy, R/o. H.No. 17-27, Addugala Street, Kodumur-518464, Kurnool District.
**Respondent No. 4** : Madhirala Ramana Reddy, S/o. M. Polireddy, R/o. Y.S.R. Colony, Jakkampudi, Vijayawada Rural, NTR District.
పై నెంబరు దావాను రెస్టోర్ చేయమని సదరు పిటిషన్ I.A. No. 385/2024 In O.S. No. 297/2022 దాఖలు చేయగా, 1 మరియు 4 రెస్పాండెంట్లుకు నోటీసు నిమిత్తం ది. 08-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. కనుక, 1 మరియు 4 రెస్పాండెంట్లున్నూ పై నెంబరు కోర్టులో ది. 08-11-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానించెదరు.
**వాయిదా తేది : 08-11-2024**
(By Court Order)
PILLA RAVI
Advocate for Petitioner/Plaintiff
Vijayawada, Cell No. : 9848110109.
30-10-2024



**మహారాజశ్రీ విజయవాడ 7వ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు**
O.S. No. 28 of 2023
Between :-
వాడేపల్లి అంబిక ... వాది
Vs
కొలకలూరు శ్రీనివాసరాజు వగైరాలు ... ప్రతివాద్లు
To,
**D1** : కొలకలూరు శ్రీనివాసరాజు, తండ్రి : కృష్ణంరాజు, 2-37/1, ప్రశాంతి నగర్, RTO ఆఫీస్ ఎదురు, నర్సీపట్నం, విశాఖపట్నం – 16.
**D3** : జి. మురళీకృష్ణరాజు, తండ్రి : మాధవ వర్మ, 1వ అంతస్తు, 21-2-10A, జెండా చెట్టు వీధి, అజయ్ హైస్కూల్ ఎదురు, ముత్యాలంపాడు, విజయవాడ – 11.
Sir,
యీ దావాలోని ప్రతివాద్లు మీద డిక్లరేషన్ దావా దాఖలు చేయగా, ప్రతివాద్లు 1 మరియు 3 లకు దావా నోటీసులు నిమిత్తం ది. 05-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. సదరు ప్రతివాద్లుకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు, పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.
ఇట్లు
పి. శేషుమోహన్
వాది తరుపున అడ్వకేటు
విజయవాడ.
30-10-2024



**IN THE COURT OF VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
I.A. No. 383/2024
In
O.S. No. 296/2022
Between :-
Kasula Vasavi ... Petitioner/Plaintiff
Vs
A. Rajasekhar Reddy & 5 Others ... Respondents
To,
**Respondent No. 1** : A. Rajasekhar Reddy, R/o. H.No. 17-27, Addugala Street, Kodumur-518464, Kurnool District.
**Respondent No. 4** : Madhirala Ramana Reddy, S/o. M. Polireddy, R/o. Y.S.R. Colony, Jakkampudi, Vijayawada Rural, NTR District.
పై నెంబరు దావాను రెస్టోర్ చేయమని సదరు పిటిషన్ I.A. No. 383/2024 In O.S. No. 296/2022 దాఖలు చేయగా, 1 మరియు 4 రెస్పాండెంట్లుకు నోటీసు నిమిత్తం ది. 08-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. కనుక, 1 మరియు 4 రెస్పాండెంట్లున్నూ పై నెంబరు కోర్టులో ది. 08-11-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానించెదరు.
**వాయిదా తేది : 08-11-2024**
(By Court Order)
PILLA RAVI
Advocate for Petitioner/Plaintiff
Vijayawada, Cell No. : 9848110109.
30-10-2024



**మహారాజశ్రీ విజయవాడ కృష్ణాజిల్లా ఏడవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు**
M.V.O.P. No. 337/ 2022
Between :-
సుంకర రాజు మరి యొకరు ... పిటిషనర్లు
And
పడకల కృష్ణమూర్తి మరి యొకరు ... రెస్పాండెంట్లు
To,
**రెస్పాండెంట్ నెం. 1** : పడకల కృష్ణమూర్తి, S/o. రంగారావు, D.No. 7-18, K. శీతారంపురం, బాపులపాడు, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా వారికి
పిటిషనర్లు మోటారు వాహన ప్రమాద నష్టపరిహారం కోరుతూ మీపై దాఖలు చేయించిన పై నంబరు పిటిషను 15-11-2024వ తేదీకి మీ హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. కాబట్టి మీరు సదరు 15-11-2024వ వాయిదా తేదినాడు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనని యెడల పై నంబరు పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలంగా తెలియపరచడమైనది.
ఇట్లు
A. బాలాజీ
P. శివనాగరాజు
పిటిషనర్ల తరపు న్యాయవాద్లు
విజయవాడ. Ph. 9848463889
30-10-2024


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188